


# ఏసీబీకి చిక్కిన మంథని సబ్ రిజిస్ట్రార్

రూ.16,500 తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు


2లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 21, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# లెక్క లేసుకుంటుండ్రు

2లో

- ఫలితాలపై నాయకులకు కుస్తీలు
- కలువని లెక్కలు అంకెలు
- అనేక వార్డుల్లో తారు మారైన అంచనాలు
- అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి
- ఒక్కొక్క అభ్యర్థి 30లక్షల పైనే ఖర్చులు
- తలలు పట్టుకుంటున్న నాయకులు అభ్యర్థులు

## పార్టీల పోస్టు మార్టం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మున్సిపల్ ఎన్నికలలో నాయకుల, అభ్యర్థులు వేసుకున్న అంచనాలు తారుమారు కావడంతో లక్షలు ఖర్చు చేసిన ఓటర్ల నాడిని పసికట్టలే కపోయామని ఫలితాలపై నాయకులు కుస్తీ పడుతూ అంకెల ను లెక్కిస్తూ ఇలా ఎలా జరిగిందంటూ తీవ్ర పోస్టార్టం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి.

జగిత్యాల,కోరుట్ల, మెట్పల్లి, రాయికల్ ధర్మపురి మున్సిపాలిటీలలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికలలో పోటీ చేసి ఎవరి వ్యూహాలు వారే పన్నుతూ గెలుపోటములలో పాలుపంచుకున్నారు. కాగా జగిత్యాల మున్సిపాలిటీలో **50** వార్డులు ఉండగా **94,800** మంది ఓటర్లు ఉన్నారు, అలాగే ధర్మపురి మున్సిపాలిటీలో **15** వార్డులు ఉండగా **14035** మంది ఓటర్లు ఉన్నారు, అలాగే కోరుట్ల మున్సిపాలిటీలో **33** వార్డులు ఉండగా **63507** మంది ఓటర్లు ఉన్నారు, అలాగే మెట్పల్లి మున్సిపాలిటీలో **26** వార్డులు ఉండగా **46201** మంది ఓటర్లు ఉన్నారు,

## లావోస్ దేశంలో సైబర్ ఫ్రాడ్




- ఉద్యోగాల పేరుతో యువతను మోసం
- అక్రమంగా తరలించి మోసాలకు పాల్పడిన **4** గురి అరెస్ట్
- నాలుగు సెల్ ఫోన్లు, కీలక పత్రాలు స్వాధీనం
- పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుని బలవంతంగా సైబర్ మోసాలు చేయించినట్టు వెలుగులోకి
- విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

2లో

## ప్రాణం తీసిన “ఇసుక“

- సమయం దాటాక మూల వాగులోకి దిగిన ట్రాక్టర్
- ట్రాక్టర్ క్రింద పడిన డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతి
- రెవెన్యూ అధికారుల అండతోనే అక్రమ దందా





2లో

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** నిబంధనలు తుంగలో తొక్కి సమయం దాటక మూలవాగులోకి ఇసుకను తరలించేందుకు ట్రాక్టర్‌కు అనుమతి ఇచ్చి ఓ నిండు ప్రాణం పోయేందుకు రెవెన్యూ అధికారులు కారణామయ్యారు. ట్రాక్టర్‌కు ఎలాంటి అనుమతి లేకుండా కాసులకు కక్కుర్తి పడడంతో ఓ డ్రైవర్ ట్రాక్టర్ క్రింద పడి మృతిచెందిన ఘటన కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.

## జీవన్ రెడ్డికి అస్వస్థత

- కిమ్స్‌కు తరలింపు
- ఆందోళనకు గురైన జీవన్ అభిమానులు
- పరామర్శించిన రాష్ట్ర మంత్రి లక్ష్మణ్‌కుమార్



16లో

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:** మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి స్వల్ప అస్వస్థకు గురి కాగా కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స చేయించగా మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రి హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆయన వర్గానికి కౌన్సిలర్ టికెట్ల కేటాయింపులోను, ఛైర్పర్సన్ ఎన్నిక విషయంలోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ఆయన వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడంతో కొంత ఇబ్బందికి గురయ్యారు.

# లావోస్ దేశంలో సైబర్ ఫ్రాడ్

ఉద్యోగాల పేరుతో యువతను మోసం

అక్రమంగా తరలించి మోసాలకు పాల్పడిన 4 గురి అరెస్ట్

నాలుగు సెల్ ఫోన్లు, కీలక పత్రాలు స్వాధీనం

పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుని బలవంతంగా

సైబర్ మోసాలు చేయించినట్టు వెలుగులోకి

విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే

వారిపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసి లావోస్ దేశానికి అక్రమంగా తరలించిన గ్యాంగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ నిందితుడు విజయేందర్ 2024 నవంబర్‌లో లావోస్ వెళ్లి అక్కడి సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌లో చేరాడు. ప్రతి వ్యక్తిని లావోస్‌కు రప్పిస్తే ఒక్కొక్కరికి సుమారు రూ 1.75 లక్షలు కమిషన్ ఇస్తామని చెప్పడంతో జగిత్యాల, పరిసర ప్రాంతాల యువతను రిక్రూట్ చేయడం ప్రారంభించాడు. బ్యాంకాక్ కాల్ సెంటర్ ఉద్యోగం పేరుతో ఒక్కొక్కరి నుండి 75,000 నుండి రూ 1,05,000 వరకు వసూలు చేసి, ముందుగా టూరిస్టు వీసాపై థాయిలాండ్ కు రప్పించి, అక్కడి నుండి ఏజెంట్ల ద్వారా సరిహద్దు అక్రమంగా దాటి లావోస్ దేశంలోని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతానికి తరలించేవారు. అక్కడ చైనా కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సైబర్ కాల్ సెంటర్లలో పని చేయమని బలవంతం చేసేవారు. అమెరికా ఇన్ఫ్లుయెన్సర్ల పేర్లతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి, ముఖ్యంగా యు ఎస్ ఎ లో నివసిస్తున్న భారతీయులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు చేయించేవారు. పని చేయనని చెప్పిన వారికి పాస్‌పోర్టులు




ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడేవారు. మోసపోయిన బాధితుని ఫిర్యాదు మేరకు ఇస్లావత్ విజయేందర్ ఆంధ్రూ ఒబులుపూర్ తండా మల్లాపూర్ మండలం మీసాల రాజశేఖర్ పెంబట్ల గ్రామం, సారంగాపూర్ మండలం, దండుగుల కళ్యాణ్ రమేష్ ఒడ్డెర కాలనీ, రంగపేట గ్రామం, శ్యామ్ రావు రాజశేఖర్ ధర్మపురి పై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు విజయేందర్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయగా, 2026 ఫిబ్రవరి 17 న రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టులో లో అరెస్ట్ చేసి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో మిగతా ముగ్గురు నిందితుల వివరాలు వెలుగులోకి రావడంతో వారిని కూడా అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు, కీలక పత్రాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. విదేశీ ఉద్యోగాలు, త్వరితగతిన వీసాలు కల్పిస్తామని చెప్పే అనుమానాస్పద ఏజెంట్లను నమ్మకూడదని, ఏ సంస్థ ద్వారా అయినా ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు, ప్రభుత్వ గుర్తింపు వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు ఉమాసాగర్, దినేష్ పాల్గొన్నారు.

# పార్టీల పోస్టు మార్టం

మొదటిపేజీ తరువాయి

అలాగే రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ఉండగా 13,084 మంది ఓటర్లు ఉన్నారు. కాగా జగిత్యాల జిల్లాలో 136, వార్డులు వమున్సిపల్ వార్డులు ఉండగా మొత్తం 2,31 627 మంది ఓటర్లు ఉన్నారు. కాగా కాంగ్రెస్ బిజెపి పార్టీల వారి వారి గెలుపుకై నాయకులు ఎంతో అంచనాలు వేసుకోవడంతోపాటు మున్సిపాలిటీ లను ఈ చే జిక్కించుకుంటామని అనేక సందర్భాలలో పేర్కొన్నారు. కానీ వాళ్ళ అంచనాలు తీరుమారు కావడంతో ఎక్కడ లోపం జరిగిందని , ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసినా కూడా ఎందుకు గెలవలేకపోయామని పోస్టుమార్టం చేస్తున్నారు. ప్రతి వార్డులో లెక్కలు వేసుకుంటూ ప్రతి వార్డులో పోస్మార్టం చేస్తు కుస్తీలు పడుతున్నట్లు సమాచారం. అనేక కార్యక్రమాలలో బిజెపి జగిత్యాల తో పాటు రాయికల్ మెట్పల్లి మున్సిపాలిటీలలో బి జె పి జెండా ఎగురవేస్తామని పలు సందర్భాలలో బిజెపి పార్టీ అధినాయకులు పలు మీటింగ్లలో పేర్కొన్న విషయం తెలిసిందే. కానీ వారి అంచనాలకు మించి తారుమారు కావడంతో ఇలా ఎలా జరిగిందని లెక్కలు వేస్తూ పార్టీ పరి స్థితులపై పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు సమాచారం. జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ రెంట్ వర్గాల్లో చివరి వరకు ఉత్కంఠ... ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు వారి వారి వార్డులలో పోటీ చేస్తున్నామని ఓటర్ల వద్ద హామీలు తీసుకుంటూ ప్రచారాలు మొదలు పెట్టినారు. జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 50 వార్డులలో పోటీ చేయగా బిఆర్ఎస్ పార్టీ కూడా 50 వార్డులలో పోటీ చేసింది బిజెపి పార్టీ మాత్రం 46 వార్డులలో పోటీ చేసింది మిగతా నాలుగు వార్డులు మైనార్టీ వార్డులు కావడం చేత అవార్డులలో పోటీ చేయలేదు. కాగా అనేక వార్డులలో గెలుస్తామనుకున్నా ఆయా పార్టీల నాయకుల అంచనాలు తారుమారు అయినాయి, బిఆర్ఎస్ పార్టీ 4 వార్డులలో మాత్రమే గెలుపొందిగా, బిజెపి పార్టీ 6 వార్డులలో మాత్రమే గెలుపొందగా, మరో 3 వార్డులలో బిజెపి రెబల్సా పోటీ చేసి గెలుపొందినారు. కాగా పట్టణంలో బిజెపికి 11 వేల ఓట్లు మాత్రమే రావడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు అలాగే ఎంఐఎం పార్టీ 2 వార్డుల్లో గెలుపొందగా, కాంగ్రెస్ పార్టీ 23 వార్డులలో గెలుపొందింది, మిగతా 10 వార్డులలో కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందినారు, మరో 2 రెండు వార్డులలో స్వతంత్రులు గెలుపొందినారూ. కాగా కాంగ్రెస్ పార్టీ 90 శాతం వార్డులలో మేమే కొలుస్తామని పలు సందర్భాల్లో పేర్కొనగా వారంచణాలు తారుమారైనాయి. బిజెపి నాయకులు అనేక వార్డులలో తెలుసుకుంటూ అవసరమైతే జగిత్యాల మున్సిపాలిటీ పై బిజెపి జండా ఎగరవేస్తామని కూడా కొన్ని సందర్భాలలో పేర్కొన్న విషయం తెలిసిందే కానీ బిజెపి టికెట్ల కేటాయింపులోనే సక్రమంగా టిక్కెట్లు గెలిచే గుర్రాలకు ఇవ్వలేదని, గెలవని అభ్యర్థులకే కౌన్సిలర్ టిక్కెట్లు ఇచ్చారని, కొందరికి డబ్బులు ఇస్తేనే టికెట్లు కేటాయించారని, పట్టణంలో పలువురు చర్చించుకోవడం గమనార్హం, ఏది ఏమైనా బిజెపి టికెట్లు పంపిణీ కానుంచి మొదలుకొని ప్రచారం సక్రమంగా చేయకపోవడంతో పాటు అనేకమంది ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య సమన్వయం లోపం ఎక్కువగా ఉన్నదని పట్టణంలో దీంతో జగిత్యాల పట్టణంలో బిజెపి పూర్తిస్థాయిలో మున్సిపల్ ఎన్నికలలో పట్టు కోల్పోయిందని పలువురు పేర్కొనడం గమనార్హం..

**కోరుట్ల మున్సిపాలిటీ నువ్వా నేనా..** కోరుట్ల మున్సిపాలిటీలో నువ్వా నేనా చందాగా అభ్యర్థులు గెలుపొందారు. అనేక వార్డులలో తక్కువ మెజార్టీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. ప్రచారాలలో మాత్రం మూడు ప్రధాన పార్టీలు పలు వ్యూహాల తో ప్రచారాలు నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులు 18 వార్డులలో గెల పొందాగా బిఆర్ఎస్ అభ్యర్థులు 8 వార్డులలో గెలుపొందారు అలాగే బీజేపీ అభ్యర్థులు 6 వార్డులలో గెలుపొందారు .ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. కోరుట్ల మున్సిపాలిటీలో బి ఆర్ఎస్ ఎక్కువ స్థానాలు గే లుసుకుంటామని అంచనా వేయగా తక్కువ ఓయుట్లతోనే కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువమంది గెలవడం తో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోంది.

**మెట్పల్లి మున్సిపాలిటీలో తారుమారైన బిజెపి వ్యూహం..** మెట్పల్లి మున్సిపాలిటీలో బిజెపి మున్సిపల్ పీఠాన్ని ద క్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ కమలనాధుల వ్యూహం అడిఆశే అయింది. కాంగ్రెస్ నాయకులు అన్ని పార్టీలతో టచ్ లో ఉండి చైర్మన్ పీఠాన్ని అధిరోహించినారు. బిజెపి నాయకులు కరెక్టు వ్యూహం తో ముందుకు పోకపోవడంతోనే ఫెయిల్ అయి చైర్మన్ పీఠాన్ని చేతులారా చేజారుచుకున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు.

**రాయికల్ మున్సిపాలిటీలో దూసుకెళ్లిన కారు..** రాయికల్ మున్సిపాలిటీలో12 స్థానాలు ఉండగా, బిజెపి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుందామని వ్యూహాలు పడినప్పటికీ ఏమాత్రం ఫలితం దక్కలేదు. బిజెపి 6 స్థానాలు బి ఆర్ఎస్ 3 స్థానాలు కాంగ్రెస్ 3 స్థానాలు గెలుపొందినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యూహాలు పన్నీ మున్సిపల్ పీఠాన్ని చేజిక్కించుకున్నారు. రాయికాల్ స్థానాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుంటున్నారని పలువురు ఊహించుకున్నప్పటికీ సాధ్యం కాలేదు అన్ని పార్టీలతో సంప్రదాయాలు కలిపి మున్సిపల్ పీఠాన్ని బిఆర్ఎస్ చేజెక్కించుకున్నారు. రాయికల్ మున్సిపల్ పీఠాన్ని బిజెపి పార్టీ అధినాయకులు వ్యూహాలు పన్నకపోవడంతోనే ద్వితీయ నాయకత్వం లోపంతోనే పీఠాన్ని చేతులారా చేజార్చుకున్నారని పలువురు పేర్కొనడం గమనార్హం.

**ధర్మపురిలో 15 స్థానాలు గెలుపుతో అధిష్టానం ప్రశంసలు..** ధర్మపురి మున్సిపాలిటీలో 15 కు 15 స్థానాలు కాంగ్రెస్ గెలుపు పొందడంతో రాష్ట్రంలో ఏ ఒక్క మున్సిపాలిటీ మొత్తం స్థానాలు ఒకే పార్టీ గెలుచుకోకపోవడం ఒక ధర్మపురిలో మాత్రమే. కావడం విశేషం.. ధర్మపురి మున్సిపాలిటీలో అన్ని స్థానాలు గెలుసుకోవడంతో పలువురు అభినందిస్తున్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గం కావడం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడంతో ఈ ప్రాంతం ఎంతో ఆదరణ పొందుతున్నట్లు తెలిసింది, దీంట్లో అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించినట్లు అయింది. కాగా జిల్లాలో ఐదు మున్సిపాలిటీలలో ప్రధాన పార్టీలు మేము ఎక్కువ వార్డుల్లో గెలుస్తామని చైర్మన్ పీఠాన్ని అధిరోహిస్తామని అనేక సందర్భాలలో బిజెపితో పాటు కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీ లు పలు సందర్భాలలో మాట్లాడిన విషయం తెలిసింది కానీ జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ధర్మపురి మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని చేజెక్కించుకోగా ఒక రాయికల్ మాత్రమే బి ఆర్ ఎస్ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నది. ఇలా ఎలా జరిగింది అంటూ అన్ని రకాల మందులు విందులో డబ్బులు పంపిణీ చేసినా కూడా ఎందుకు గెలవలేకపోయామని పార్టీల అధినాయకులు, నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు ఫలితాలపై పోస్టుమార్టం చేస్తూ , ఫలితాలు అనుకున్నవి రాక మారడం పట్ల ఎక్కడ ఓట్లు వచ్చినాయి ఎక్కడ రాలేదు అంటూ అంకెలు లెక్కలు చేస్తూ తీవ్రంగా పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.

# ఏసీబీకి చిక్కిన మంథని సబ్ రిజిస్టర్

రూ.16,500 తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

**మంథని ప్రభాతవార్త:** మంథని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి రాజ్యం ఏలుతుంది శుక్రవారం భూమి రిజిస్ట్రేషన్ కోసం బాధితుని వద్ద రూ.16,500 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండ్ గా దొరికారు. కరీంనగర్ ఏసిబి ఇన్చార్జి డిఎస్పి మధు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి బాపు తన ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం రిజిస్టర్ కాసర్ల రాజేందర్ డాక్యుమెంట్ రైటర్ రషీద్ ద్వారా శుక్రవారం రూ.16,500 లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికినట్లు ఏసీబీ డిఎస్పి మధు తెలిపారు. వారి వద్ద నుండి డబ్బులు రికవరీ చేసి మంథని రిజిస్టర్ కాసర్ల రాజేందర్, డాక్యుమెంట్ రైటర్ రషీద్ లను కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఆయన తెలిపారు. సందర్భంగా ఏసీబీ డిఎస్పి మధు మాట్లాడుతూ ఉద్యోగులు లంచాలు అడిగితే వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

# ప్రాణం తీసిన "ఇసుక"

సమయం దాటాక మూలవాగులోకి దిగిన ట్రాక్టర్

ట్రాక్టర్ క్రింద పడిన డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతి

రెవెన్యూ అధికారుల అండతోనే అక్రమ దందా

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** నిబంధనలు తుంగలో తొక్కి సమయం దాటక మూలవాగులోకి ఇసుకను తరలించేందుకు ట్రాక్టర్‌కు అనుమతి ఇచ్చి ఓ నిండు ప్రాణం పోయేందుకు రెవెన్యూ అధికారులు కారణామయ్యారు. ట్రాక్టర్‌కు ఎలాంటి అనుమతి లేకుండా కాసులకు కక్కుర్తి పడడంతో ఓ డ్రైవర్ ట్రాక్టర్ క్రింద పడి మృతిచెందిన ఘటన కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవి (48) అనే డ్రైవర్ కొండాపూర్ గ్రామ శివారులోని మూలవాగులో ట్రాక్టర్ క్రింద పడి శుక్రవారం మృతిచెందాడు. గ్రామాలలోని ఆయా అవసరాల నిమిత్తం ఇసుక అనుమతిని రెవెన్యూ అధికారులు జారీ చేస్తుండగా, అందులో భాగంగా కొండాపూర్ గ్రామంలోని మూలవాగు నుండి ఇసుకను తీసేందుకు రెవెన్యూ అధికారు లు అనుమతి ఇచ్చారు. డీడీలు తీసుకోన్న కమర్షియల్ ట్రాక్టర్‌లు ఇసుకను తీసుకునేందుకు 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తరలించేందుకు అనుమతులు ఉన్నాయి. అయితే నిజామాబాద్ గ్రామానికి చెందిన శోభన్ ట్రాక్టర్‌పై రోజు వారి కూలీగా డ్రైవర్ పనిచేసేందుకు తాళ్లపల్లి రవి వెళ్లాడు. సుమారు 5:30 ప్రాంతంలో ఇసుక లోడ్ చేసుకుని ఒడ్డుపై వస్తుండగా ప్రమాదశాత్తు కాలు జారి క్రింద పడడంతో ట్రాక్టర్ టైర్లు శరీరంపై నుండి వెళ్లింది. నడుము, కాళ్లు విరిగిపోవడంతో గమనించిన డ్రైవర్లు సిరిసిల్లలోని ఓ దవాఖనకు తరలించి, వైద్యం అందిస్తుండగా రవి మృతిచెందాడు. ఇది ఇలా ఉండగా రవి నడిపిన ట్రాక్టర్‌కు ఎలాంటి అనుమతులు లేకున్నా, సమయం దాటిపోయినా, ట్రాక్టర్ నెంబర్, ట్రాలీ నెంబర్ లేకున్నా, మూలవాగు వద్ద డ్యూటీలో ఉన్న రెవెన్యూ అధికారి భిక్షపతి అనుమతి ఇవ్వడంతోనే రవి ప్రాణాల మీదుకు వచ్చింది. పేదోడు తట్టెడు ఇసుకను, మట్టిని తీసుకపోతేనే నాన హంగామ చేసే రెవెన్యూ అధికారులు రోజంతా అనుమతి లేని ట్రాక్టర్‌ను ఇసుక తరలించేందుకు ఎందుకు ఒప్పుకున్నడాని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ట్రాక్టర్‌ను అనుమతి ఇంచకపోతే రవి ప్రాణాలు దక్కేవని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఇలా అనుమతి పేరిట అక్రమాలు జరుగుతున్న పట్టించు కోని అధికారిపై చర్యలు తీసుకుని కుటుంబ పోషకుని కోల్పోయిన బాధిత కుటుంబానికి పరిహారం అందించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు. మృతునికి భార్య లత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ప్రమాద ఘటన తెలుసుకున్న ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి ప్రమాదానికి కారణామైన ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# ఆస్తి కోసం తమ్ముడి కుటుంబంపై అన్న కొడుకు కత్తితో ఘాతుకం

### ముగ్గురికి తీవ్ర గాయాలు

### నిందితుడి అరెస్ట్ వివరాలను వెల్లడించిన ఏసీపీ మడత రమేష్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

ఆస్తి వివాదం, చిన్నపాటి మనస్పర్థలు ఒకే కుటుంబంలో తీవ్ర రక్తపాతానికి దారితీశాయి. గోదావరిఖని మార్కండేయ కాలనీలో తన బాబాయ్ కుటుంబాన్ని అంతమొందించాలనే క్రూర ఆలోచనతో ఓ యువకుడు తెల్లవారుజామున కత్తితో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి కలిసి శుక్రవారం వెల్లడించారు. మార్కండేయ కాలనీకి చెందిన గాడిచెర్ల సారయ్య, మృతుడు శ్రీనివాస్ అన్నదమ్ములు కాగా, వీరిద్దరూ పక్కపక్కనే నివాసం ఉంటున్నారు. శ్రీనివాస్ గత ఏడాది మరణించగా, ఆయన భార్య సుమిత్రి, కుమారుడు ప్రణయ్, తల్లి కొమురమ్మ అక్కడే ఉంటున్నారు. అయితే, సారయ్య కుమారుడైన నిందితుడు గాడిచెర్ల రామ్ దూత్ (28), తన బాబాయ్ కుటుంబం నడుపుతున్న కిరాణా షాపు వల్ల వచ్చే పొగ, వాసన కారణంగా తమ తల్లిదండ్రుల ఆరోగ్యం పాడవుతోందని తరచూ గొడవ పడేవాడు. దీనికి తోడు, బాబాయ్ కుటుంబ సభ్యులను చంపితే ఆస్తి మొత్తం తనకే దక్కుతుందనే దురాలోచనతో పక్కా పథకం రచించాడు. హత్య చేయడానికి రామ్ దూత్ గత ఏడాది అక్టోబర్‌లోనే ఆన్‌లైన్ ద్వారా ఒక కొబ్బరి కత్తిని కొనుగోలు చేసి ఇంట్లో దాచిపెట్టాడు. శుక్రవారం తెల్లవారుజామున సుమారు



5 గంటల సమయంలో పిన్ని సుమిత్రి నిద్రలేచి బయటకు వెళ్లిన సమయం చూసి, రామ్ దూత్ కత్తితో పక్కింట్లోకి దూరాడు. గాఢ నిద్రలో ఉన్న తమ్ముడు ప్రణయ్‌పై ఛాతీ, మెడ భాగాల్లో విచక్షణారహితంగా దాడి చేశాడు. అరుపులు విని అడ్డువచ్చిన అమ్మమ్మ కొమురమ్మను, పిన్ని సుమిత్రిని కూడా కత్తితో నరికి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు కేకలు విని అక్కడికి చేరుకోవడంతో నిందితుడు రక్తపు మరకలతో ఉన్న బట్టలు మార్చుకుని అక్కడి నుండి పరారయ్యాడు. బాధితులను వెంటనే కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టి, గోదావరిఖని జూనియర్ కాలేజీ గ్రౌండ్ సమీపంలో పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి దాడికి ఉపయోగించిన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.




## అనారోగ్యంతో కాంట్రాక్ట్ డ్రైవర్ మృతి

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన నల్ల సంతోష్ (48) అనే సింగరేణి కాంట్రాక్ట్ డ్రైవర్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయన ఆర్జీ-3 డివిజన్‌లోని ఎస్ అండ్ పీసీ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల సంతోష్ అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటుకు గురై పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. సంతోష్ మృతితో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సహోద్యోగులు ఆయన మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## మద్యం మత్తులో జారిపడి వ్యక్తి మృతి

**ఓదెల, ప్రభాత వార్త:**



మద్యం మత్తులో జారి పడటంతో తల వెనుక మెడపై బలమైన గాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఓదెల మండలం కొలనూరు గ్రామంలో జరిగింది కొలనూరు గ్రామానికి చెందిన గొర్రె ఓదమ్మ రాయమల్లు దంపతులకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం కలదు కూతురు అలాగే పెద్ద కుమారునికి పెళ్లిళ్లు అయినవి చిన్న కొడుకు గొర్రె అనిల్ కు ఇంకా పెళ్లి కాలేదు చిన్న కొడుకు అనిల్ ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయం చేస్తూ ఉంటాడు ఈ మధ్యనే గత మూడు రోజుల నుంచి అతిగా మద్యం తాగి ఇంటికి వస్తున్నాడని ఎందుకు ఇలా మద్యం తాగుతున్నావని అడిగితే పని ఎక్కువ అయింది అలసిపోయి తాగుతున్నానని అన్నాడు అదేవిధంగా 19 ఫిబ్రవరి 2026 గురువారం రాత్రి సుమారు 11 గంటల వరకు ఏం తినకుండానే పడుకున్నాడని ఆ తర్వాత రాత్రి 11 గంటల 30 నిమిషాలకు లేచి బాత్రూంకు అని వెళ్తూ మద్యం మత్తులో బాత్రూం దగ్గర కాల్ జారీ కింద వెళ్లెలికల పడిపోవడంతో వెంటనే తన తల్లి చూసి పెద్దకొడుకు అంజి ని పిలిచి ఇద్దరు కలిసి లేపి చూడగా అప్పటికే అనిల్ కి శ్వాస లేదు బిగ్గరగా ఏడవడంతో పక్కింటివారైన జక్కుల మధు తోట శ్రీనివాసు జెట్ట లక్ష్మి ్మ గేట్ల కిషన్ రెడ్డి మరికొందరు వచ్చారని వారందరూ అనిల్ ని పరిశీలించి చూడగా తల వెనుక మెడపై బలమైన దెబ్బలు తగలడం వల్ల అక్కడికక్కడే చనిపోయాడని మద్యం మత్తులో ఉండి మూత్రానికి అని వెళ్లగా బాత్రూం దగ్గరనే ప్రమాదవశత్తు కాలుజారి వెళ్లెలికిల కింద పడిపోగా తల వెనుక మరియు మెడ భాగంలో బలమైన గాయములు అవ్వడంతో అక్కడికక్కడే చనిపోయినాడు అని మృతుని తల్లి ఓదమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

### -ఆసుపత్రికి తరలింపు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై ధరూర్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,టీ ఆర్ నగర్‌కు చెందిన దివిటి నర్సయ్యతన ఆటోతో వెళ్తుండగా,అదే కాలనీకి చెందిన ౕపల్లపు లక్ష్మీరాజం ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో లక్ష్మీరాజం తలకు తీవ్రమైన గాయాలయ్యాయి.రక్తం మడుగులో ఉన్న బాధితుడిని చూసి స్థానికులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని.108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.అయితే,అంబులెన్స్ సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోలేదు.బాధితుడి పరిస్థితి విషమించడంతో,అక్కడే ఉన్న ఒక ఆటోలో అతడిని చికిత్స నిమిత్తం స్థానికులు ఆసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన డైరీ, కాలెండర్ ఆవిష్కరణ

**కొడిమ్యాల-ప్రభాతవార్త:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన డైరీ మరియు క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి సుజాత చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది కి మార్గదర్శనంగా నిలిచి అన్ని కార్యక్రమాలలో జిల్లాను ప్రగతి పతంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు లింగ రామ్మోహన్, కార్యదర్శి రాజశేఖర్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సాగర్ రావు ,సందీప్, హరి నాయక్,జ్యోతి మరియు ఎం ఓ సత్యనారాయణ, ఆరోగ్య విద్యా బోధకులు భువనేశ్వర్, శంకర్, శ్రీనివాస్ శ్రీధర్, రాజేశం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కూమర్

**సారంగాపూర్ ప్రభాత వార్త:**



సారంగాపూర్ గ్రామానికి చెందిన ఏఈ అశోక్ రెడ్డి తల్లి కాయితీ లక్ష్మీ ్మ అనారోగ్యం తో శుక్రవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారువెంట గ్రామ నాయకులుమాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి,ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు మంచి రోజుల

### రాష్ట్ర కన్వీనర్ గుండేటి. ఐలయ్య యాదవ్

**ఓదెల,ప్రభాతవార్త:**



పత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాకా కొట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వంలో ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ ఉద్యమకారులకు మంచి రోజులు రాబోతున్నాయని సంబరాలకు ఉద్యమకారుల అందరూ సిద్ధంగా ఉండాలని అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, టి పి సి సి మహేష్ కుమార్ గౌడ్‌లకు ఉద్యమకారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

**సారంగాపూర్ ప్రభాత వార్త:**



మండలం లోరేచపల్లి గ్రామానికి చెందిన కల్లూరి రాజవ్వ,,(56) సం.. ,అనునామే వారి ఇంటి వద్ద దగ్గర గల చేదబావి వద్ద నీళ్ళు తోడేటప్పుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది మృతు రాలి కొడుకు కల్లూరి వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్.ఐ.పి.గీత పేర్కొన్నారు

## అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాలకు 5.18కోట్లు మంజూరు

**వరంగల్ సిటి ఫిబ్రవరి20 ప్రభాతవార్త**

వరంగల్ లోని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల బలోపేతానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించాయి.నేషనల్ అయూష్ మిషన్ ద్వారా భారత ప్రభుత్వం రూ. 5.18 కోట్ల నిధులను మంజూరు చేసింది.ఈ నిధులతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు,విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, ప్రయోగశాలలు,ఆసుపత్రి సదుపాయాల విస్తరణ, మరియు మౌలిక వసతుల తో కూడిన అభివృద్ధి పనుల ను నెలకొల్పనున్నారు.ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బాల్నే సాంబమూర్తి మాట్లాడుతూ ఈ నిధులతో కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం, ప్రాక్టికల్ శిక్షణకు మరింత అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఆయుర్వేద వైద్య రంగంలో ఉన్నత స్థాయి సేవలు అందించేందుకు ఈ అభివృద్ధి పనులు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 20 ప్రభాత వార్త**

వర్ధన్నపేట మండలం ఇల్లంద శివారు ఆకేరు వాగుపై సాగునీటి కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. సుమారు రూ. 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ, మరమ్మత్తు పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు శుక్రవారం పరిశీలించి నాణ్యతతో కూడిన పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వర్షాకాలం లోపు పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చెక్ డ్యామ్ తో అకేరు పరివాహక ప్రాంతంలోని గ్రామాల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరుగుతుందని వందలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, వేసవిలో పశువుల తాగునీటి సమస్య కూడా తీరుతుందని తెలిపారు. గత పదేళ్లలో ఆకేరు వాగు అభివృద్ధిని విస్మరించారని, తమ ప్రభుత్వం రాగానే ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

## మహిళల అభ్యున్నతికి పెద్దపీట

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


## తండ్రియాల గ్రామంలో 30 లక్షలతో నిర్మిస్తున్న మూడు వివో బిల్డింగ్లకు శంకుస్థాపన

కథలాపూర్ ప్రభాతవార్త



పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం తండ్రియాల గ్రామంలో 30 లక్షలతో నిర్మిస్తున్న మూడు వివో బిల్డింగ్లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన త్యాగాలను గుర్తుంచుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణలో సామాన్య ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. మఘల్ పాలనలో సామాన్య ప్రజలపై జరిగిన అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి స్వరాజ్యాన్ని స్థాపించేందుకు చేసిన ప్రయత్నాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. ఆయన ధైర్యసాహసాలు, నాయకత్వ గుణాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. పాపన్న సామాజిక న్యాయం కోసం, దళితులు బహుజనులు, పేదల హక్కుల పరిరక్షణ కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. సమాజంలో సమానత్వం, స్వాభిమాన భావన పెంపొందించడంలో పాపన్న పాత్ర విశేషమని తెలిపారు.. కథలాపూర్ మండల వరద ప్రదాయిని కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఇప్పటికే కుడి ఎడమ కాలువల నిర్మాణానికి భూసేకరణ జరిగిందని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి పెద్దపీతెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కు పెద్ద పీట వేస్తున్నట్లు విప్ తెలిపారు.. అందులో భాగంగా మహాలక్ష్మి   మ్ర పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని, 500 కే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.. అదేవిధంగా ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా స్వయంసహాయక సంఘాల మహిళలకు వడ్డీ రహిత రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తూ మహిళా శక్తిని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.. స్వయం సహాయక వ్యాపారాల ప్రారంభానికి ఆర్థిక సహాయం అందిస్తూ మహిళలను ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ సర్పంచ్ ముధం రవి. గౌడ సంఘం ప్రతినిధులు మహిళా సంఘాల ప్రతినిధులు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు చౌదరి. తొట్ల అంజయ్య. తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## మట్టి నమూనా పరీక్షలపై అవగాహన

కోరుట్ల రూరల్ ప్రభాతవార్త



నేల(మట్టి) ఆరోగ్య సంరక్షణ మట్టి నమూనా పరిక్షలు పైన కల్లూరు మాడల్ స్కూల్, విద్యార్థులకు శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నాగమణి నిర్వహించారు. విద్యార్థులకు ప్రస్తుతం మండలం లోని నేలల సారం వాటి ఆరోగ్య ఎదుగుదల యాజమాన్యం ప్రాముఖ్యత ను తెలుపుతూ ప్రస్తుతం కోరుట్ల మండలం లోని రైతులు నేల ఆరోగ్యం ఏ విదంగా పరిరక్షి   స్తారు , సేంద్రియ మరియు సహజ వ్యవసాయం, నేల ఆరోగ్యం పెరుగుదల, రసాయన ఎరువుల వాడకం వాటి వల్ల నేల లో జరిగే చర్యల గురించి వివరించారు. విద్యార్థులు ఇప్పటినుండే నేల ఆరోగ్యం గురించి, రసాయనిక ఎరువుల వాడకం గురించి అవగాహన పెంచుకోవాలని మట్టి నమూనా పరీక్షా ఏ విధంగా చేస్తారో తెలిపి దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాత వార్త

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష   ్యమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధర్మపురి లక్ష్మీ   మ్ర నరసింహ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. లబ్ధిదారుని దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రతి అర్హునికి లబ్ధి చేయడమే లక్ష   ్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 6500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం వారి కడుపు నింపుకొని, ఆర్థికంగా బలపడడమే లక్ష   ్యంగా నియోజకవర్గాన్ని దోచుకున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లను మంజూరు చేసి అందరికీ సొంతింటి కల నెరవేరుస్తామన్నారు . కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాలలో కూడా ఇందిరమ్మ నూతన గృహప్రవేశాలకు హాజరై లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బలిజ రాజారెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు ఉయ్యాల నరసయ్య, పసుల కృష్ణ ప్రసాద్, ఉయ్యాల శేఖర్, పసుల చిన్నయ్య, మగ్గిడి వెంకటి, బలిజ శివప్రసాద్, లబ్ధిదారుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఉన్నారు.



## రక్తదానం చేసిన యువకుడు

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త



పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విజయ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్..ను సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ..లీలీలీసెల్ పాయింట్ నిర్వాహకుడు, సామాజిక సేవకుడు చిట్యాల మహేష్ కు సమాచారం అందించగా వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్త దానం చేశారు. ఇప్పటి వరకు మహేష్ 14సార్లు రక్త దానం 4సార్లు ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగిందని అత్యవసర సమయాల్లో రక్త దానం చేసిన ఆయనను పలువురు అభినందించారు.

## బాలామృతంతో నోరూరించే వంటకాలు

### ఆకట్టుకున్న వంటకాల ప్రదర్శకౌన్సిలర్ శిరీష శేఖర్ కు ఘన సన్మానం

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త





కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు ఏకిన్పూర్ ఉన్నత ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాలామృతం వంటకాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి 6వ వార్డు నూతన కౌన్సిలర్ శిరీష-శేఖర్ దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా చిన్నారుల కోసం పంపిణీ చేస్తున్న ఖిబాలామృతంఖితో కేవలం ఒకే రకమైన ఆహారం కాకుండా.. పిల్లలు ఎంతో ఇష్టంగా తినేలా లడ్డూలు, కేక్, పకోడీలతో పాటు పలు రకాల రుచికరమైన, బలవర్ధకమైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. వినూత్నంగా బాలామృతంతో తయారు చేసిన ఈ వంటకాలను రుచి చూసిన ముఖ్య అతిథులు.. ఉపాధ్యాయులను, అంగన్వాడీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ శిరీష-శేఖర్ దంపతులను పాఠశాల, అంగన్వాడీ సిబ్బంది శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. వార్డు అభివృద్ధికి, పాఠశాల పురోగతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కౌన్సిలర్ ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీపక్, ఉపాధ్యాయులు గంగారెడ్డి, అలాగే ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు, కవిత, మంజుల, ఆయాలు, విద్యార్థులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో లభించిన మృత దేహం

కోరుట్ల, ప్రభాత వార్త



మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గుండంపల్లి శంకర్ తండ్రి గంగరాజు వయసు 42 సంవత్సరముల అనునతడు గత సంవత్సరం నుండి మద్యానికి బానిసై తేదీ: 1302 2026 రోజున ఉదయం 6 గంటలకు మెట్పల్లిలోని తన అత్తగారి ఇంటి నుండి కట్లకుంట గ్రామానికి వెళ్తున్నానని ఇంట్లో వారికి చెప్పి బయటకు వెళ్లాడని అతను కట్లకుంట గ్రామానికి చేరుకోకపోవడంతో అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులు ఇండ్లలో ఎంత వెతికిన తన ఆచూకీ లభించలేదు నిన్న రాత్రి కోరుట్ల పట్టణ శివారులోని డి ఫార్టీ కెనాల్ సమీపంలో గల వ్యవసాయ బావిలో ఒక వ్యక్తి మృతదేహం లభించగా మృతుడి బంధువులకు సమాచారం అందించగా వారు ఈ రోజు వచ్చి చూసి మృతుడు గుండంపల్లి శంకరేనని బంధువులు గుర్తించి తల్లికి తెలియ జేశారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మేడిపల్లి :ప్రభాత వార్త

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఉసికెల కుమార్ అనారోగ్యంతో ఆకస్మికంగా చిన్న వయసులోనే చనిపోయిన చాలా రోజుల నుండి చికిత్స తీసుకోవడం, ఆసుపత్రులలో పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు కావడంతో అధిక అప్పులతొ కుటుంబం చితికి పోయింది. మృతుడికి భార్య, చిన్న పాప మనోష్ని (7) ఉన్నందున వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని సోషల్ మీడియా వేదికగా దాతలను సంప్రదించగా కొందరు దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేసిన మొత్తం రూ"47.000/మృతుడి కూతురు మనోష్ని పేరు మీద పోస్టు ఆఫీసులో ్ఞ సుకన్య సమృద్ధి అకౌంట్ తీసి అందులో డిపాజిట్ చేసి ఆ పాస్ బుక్ ను ఈ రోజు మృతుని కుటుంబానికి అందించడం జరిగింది... బాధిత కుటుంబం దాతలందరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు.



# కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడు

**-నేడు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో తగిన గౌరవం ఇవ్వాలి**

**-సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కొత్త కాలంలో కాంగ్రెస్ పార్టీని 10 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి బలోపేతం చేశాడని నేడు కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి తగిన గుర్తింపు ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కోరారుఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గా,నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయంను ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ కి, పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్‌కి మీడియా ద్వారా తెలియజేస్తున్నా అన్నారు.జీవన్ రెడ్డి కి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. అన్నారుకాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంతోని అన్ని రకాలుగా పోరాటాలు చేశారన్నారురాజకీయంగా జీవన్ రెడ్డి కి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్ తోనే కలిసి నడవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారన్నారుకష్టకాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డి కి అవమానం జరగకుండా ఇంఛార్జి నటరాజన్ , పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ చొరవ చూపాలి ఉన్నారుజీవన్ రెడ్డి కి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఇంఛార్జిని ,పీసీసీ ప్రెసిడెంట్ ను కోరుతున్నానని పేర్కొన్నారు

## అగ్నివీర్ అభ్యర్థులకు 90 రోజుల ఉచిత శిక్షణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని ఆసక్తి గల యువత సైన్యంలో చేరే లక్ష్యాన్ని సాకారం చేసేందుకు అగ్నివీర్ యూపీహెచఎస్ శిక్షణ పథకం 2026 ద్వారా 90 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు శారీరక, లిఖిత పరీక్షలకు అవసరమైన పూర్తి స్థాయి కోచింగ్‌తో పాటు ఫిజికల్ ట్రైనింగ్, మెడికల్ పరీక్షలపై అవగాహన, గ్రౌండ్ ప్రాక్టీస్, యూనిఫామ్ మరియు స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజన వసతి కూడా ఉంటుంది. పెద్దపల్లి జిల్లాకు చెందిన 17.5 నుండి 22 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 10వ తరగతి ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు మాత్రమే ఈ శిక్షణకు అర్హులు. ఆసక్తి గల వారు ఫిబ్రవరి 23 లోపు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని, ఫిబ్రవరి 25న నిర్వహించే మెడికల్ పరీక్షల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని కలెక్టర్ వివరించారు. శిక్షణ మార్చి 1 నుండి మే 31 వరకు కొనసాగుతుంది. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో రామగిరిలోని సెంటెనరీ కాలనీ రుద్రమదేవి స్టేడియం వద్ద ఉదయం 6:00 నుండి 8:00 గంటల మధ్య హాజరై పేర్లు నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం 9573688952, 9949725997, 8106807784 నంబర్లను సంప్రదించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ద్వారా జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో ముద్రా యోజనపై అవగాహన సదస్సు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ ఆరఎంపీలో భాగంగా, ప్రధాన మంత్రి ముద్రా యోజనపై పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలోని ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కీర్తి కాంత్, బ్యాంకింగ్ ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్ ప్రతినిధి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై, యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, ఆర్థిక అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షకులుగా వ్యవహరించిన సంతోష్, విజయ్ ముద్రా రుణాల వర్గాలు, అర్హత ప్రమాణాలు, బ్యాంకు రుణాల పొందే విధానంపై ఔత్సాహికులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈడిసి మేనేజర్ హరీష్, అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో స్థానిక ఎంఎసఎంఇ యూనిట్లు, నిరుద్యోగ యువత పాల్గొని ముద్రా యోజన అంశాలను తెలుసుకున్నారు. జిల్లాలో చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం, సంస్థాగత రుణాలను సులభంగా పొందేలా చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## గ్రామ సర్పంచ్ బోడ సాగర్‌కు ఘన సన్మానం

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రంగసాగర్ గ్రామానికి చెందిన సర్పంచ్ గూడ సాగర్‌కు ఘన సన్మానం చేసి సత్కరించారు.శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 287 వ జగిత్యాల జిల్లా స్థాయి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా బీర్ పూర్ సర్పంచుల మండల్ ఫోరం ఉపాధ్యక్షులు గా మొదటిసారిగా మరియు రంగసాగర్ గ్రామ సర్పంచ్‌గా జనరల్ రిజర్వేషన్ లో వారి కుటుంబ సభ్యులతో కలిపి రెండవసారి సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో బోడ సాగర్ ను జగిత్యాల జిల్లా సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగసాగర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని సంతు సేవాలాల్ ఆదర్శంగా గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు.

## ఇందిరమ్మ గృహంతో సాకారమైన కల

ప్రజాప్రతినిధులపై కృతజ్ఞతగా ఫోటోలతో గృహప్రవేశం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలో పేద కుటుంబం ఎంతోకాలంగా ఎదురుచూసిన స్వంతింటి కల నెరవేరింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణం కింద డబుల్ బెడ్ రూమ్ గృహం మంజూరు కావడంతో లబ్ధిదారుడు మూడు నెలల వ్యవధిలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి గృహప్రవేశం నిర్వహించారు. ఇల్లు మంజూరు కావడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి పట్ల తన కృతజ్ఞతాభిమానాలను చాటుకుంటూ వారి చిత్రాలను గృహంలో ఏర్పాటు చేసి శుభకార్యాన్ని ప్రారంభించడం విశేషంగా నిలిచింది. ఇందిరమ్మ ఇల్లు మా కుటుంబానికి నిజంగా వరప్రసాదం. అద్దె బాధల నుంచి విముక్తి కలిగింది అంటూ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ పేదలకు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పిస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన చింతలపల్లి రాజిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జగిత్యాల పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి రాజిరెడ్డిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి డాక్టర్లకు సూచించారు.బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వెంట జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ప్రముఖ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,ఆకుల కిష్టయ్య,కౌన్సిలర్ నాగరాజు,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించిన డీఈఓ

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని, మరియు కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాము,అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ సందర్శించినట్టు ఎంఈఓ నాగభూషణం తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పి.హెచ్.ఎస్.ఎస్ తుంగూరు, బీర్పూర్ మండలం లో జరిగిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్శనలో భాగంలో ఈ నెలలో లో నిర్వహించే ఫౌండేషన్ లిటరసీ స్టడీ మూడో తరగతి విద్యార్థుల కొరకై వారి అభ్యసన స్థాయి మెరుగుపరచడానికై నిర్వహించిన మాక్ టెస్టుల ఫలితాలను ఈ సమావేశంలో విశ్లేషించడం జరిగిందని , ఈ నెలలో నిర్వహించే ఎఫ్ ఎల్ ఎస్ జాతీయ పరీక్షలో ఉత్తమ ర్యాంకును సాధించే విధంగా విద్యార్థులకు శిక్షణను పాఠశాల స్థాయిలో అందించాలని విద్యాధికారి రాము సూచించారు.సందర్శనలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి వసతుల కల్పనను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.. కాంప్లెక్స్ సమావేశంలో ప్యానెల్ బోర్డు వినియోగాన్ని పరిశీలించి, నమూనా ప్రశ్నాపత్రాల తయారీని పరిశీలించి సంతృప్తికరం వ్యక్తం చేసినాట్టు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల విద్యాధికారి సిరుప నాగభూషణం తుంగూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి కాంప్లెక్స్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు...

## నూతన డ్రైనేజీ,రోడ్డు పనులు ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పెంట కావేరి కిషోర్, ఉప సర్పంచ్ దాడి మనోహర్ నూతన డ్రైనేజీ,రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మందికి ఇబ్బందులుగా ఉంటున్న రోడ్డు పనులు ఈ రోజు సఫలీకృతం కావడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రేవతి, వార్డు సభ్యులు,గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ భోజనం కోసం ఎదురుచూపులు

వరంగల్ సిటి ఫిబ్రవరి20 ప్రభాతవార్త

నిత్యం పేదల తో కిటకిటలాడే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏదో ఒక సమస్యలు తలెత్తుతూనే ఉంటాయి.సిబ్బంది నిరక్ష్యమో లేక అధికారుల పర్యవేక్షణ లేక పోవడమో కాని మొత్తం మీద ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరుకునే రోగులు,వారితో వచ్చే బంధువులు ఇబ్బందులు పడుతున్నారు.శుక్రవారంరోజున చంద కాంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వరంగల్ లో చికిత్స కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలు,వారి వెంట వచ్చిన బంధువులు అన్నపూర్ణ భోజనం కోసం ఎదురు చూసారు.ప్రతి రోజు 11 నుండి12 గంటల మధ్య సమయం లో తెరిచి 5 రూపాయాల కు అన్నపూర్ణ భోజనం అందించాల్సిన అన్నపూర్ణ బోజనం కేంద్ర నిర్వాహకులు రాకపోవడం తో ఆకలి తో అలమటించారు. సికిఎం మెటర్నిటీ ప్రాంతానికి ఉదయం 11 గంటలకే భోజనం వచ్చినప్పటికి,కేంద్రాన్ని తెరిచే వారు లేక వాహనం రోడ్డుపైనే ఉండిపోయింది.దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణులు,ప్రసూతి మహిళలు,బందువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



## సుందర చైతన్య నంద స్వామిని కలిసిన చైర్మన్ లింబాద్రి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సుందర చైతన్య ఆనంద స్వామి ని హైదరాబాదులో గురువారం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తన సహచర కౌన్సిలర్లతో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మైలారపు లింబాద్రి మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనందుకు స్వామి సుందర చైతన్యానంద స్వామి జి అభినందనలు ఆశీర్వచనాలు అందించినట్లు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అన్నమయ్య మీసేవ నరేష్, బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, ఓంకార్ నవీన్, పందిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక భావనతో ప్రశాంతత

కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక భావనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జారపు శ్రీనివాస్,నాయకులు నేరెళ్ల శ్రీనివాస్,తిపిరెడ్డి జీవన్ రెడ్డి,మగ్గిడి భూమారెడ్డి, చిలివేరి సత్యం,ఇల్లేందుల రాజు,పిడుగు తిరుపతి రెడ్డి, బండ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డ్ కౌన్సిలర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ను మడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కౌన్సిలర్ గా గెలుపొంది మొదటి సారి వారి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్ మార్కెట్ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం వార్డు మెంబర్ తాళ్లపెల్లి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి శంకర్,మ్యాకమల్ల అశోక్,మర్రి శ్రీనివాస్ ,ఎగ్గెటి సుధాకర్ రామిడి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన అధ్యక్షుడు రామిడి సూర్యతేజ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని దుర్గా కాలనీకి చెందిన ఆడపు కిరణ్ పై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 7:30 గంటలకు కిరణ్ అన్న అయిన శ్యామ్ తమ నాన్నతో గొడవ పడుతున్నడగా తమ అన్న భార్య అయిన దేవిక కిరణ్ ను,తన భార్యను తిడుతూ ఉండగా కిరణ్ వెళ్లి ఎందుకు తిడుతున్నావని అడగగా అక్కడే ఉన్న బకెట్ తో తన అన్న కిరణ్ మొహంపై కుడి కాలుపై ఎడమ భుజం పై కొట్టగా రక్త గాయాలయ్యాయని చేసిన ఫిర్యాదు మేరకు శ్యామ్, అతని భార్య దేవికలపై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## డా. ఎన్ శ్రీశైలం, కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని టిపిటిఎఫ్ ప్రాతినిధ్యం..

కమలాపూర్: ప్రభాత వార్త.



టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ కార్యదర్శి సైదులు ఐఎఫ్ఎస్ కీ, ఏంజెపి బీసీ వెల్ఫేర్ సొసైటీ జాయింట్ సెక్రటరీ శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ కి, ఇటీవల హనుమకొండ జిల్లా కమలాపూర్ ఎంజెపి బిసి రెసిడెన్షియల్ కాలేజి తరగతిగదిలో విద్యా బోధన చేస్తూ కుప్పకూలిపోయి గుండెపోటుతో, గూడూరు గ్రామానికి చెందిన డాక్టర్ ఎన్ శ్రీశైలం మరణించాడు. అతని కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని కోరుతూ, వినతి సమర్పించారు. కమలాపూర్ ఎంజెపి బిసి రెసిడెన్షియల్ కాలేజిలో సివిక్స్ గెస్ట్ లెక్చరర్గా పనిచేస్తున్న డా. నన్నెబోయిన శ్రీశైలం 02 022026న గుండెపోటుతో తరగతి గదిలోనే కుప్పకూలిపోయి మరణించారు. వారి కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ, శ్రీశైలం విద్యార్థులకు గురువుగా, మార్గదర్శకుడుగా ఉన్నారని, వారి కుటుంబానికి ఉద్యోగం కల్పించడం మనందరి బాధ్యతని తెలిపారు. శ్రీశైలం 10 సంవత్సరాల నుండి కమలాపూర్ మహాత్మజ్యోతిభాపూలే బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సివిక్స్ గెస్ట్ లెక్చరర్గా పనిచేస్తున్నారని, వారి సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగరావు, అకాడమిక్ సెల్ కమిటీ సభ్యులు ఎం. రామాచారి, శ్రీశైలం కుమారుడు సాయి కృష్ణ పాల్గొన్నారు.

## మేడారం జాతరపై పుస్తకం విడుదల

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ "గాడెస్ ఆఫ్ ఫోక్" పేరుతో మేడారం జాతరపై ప్రచురించిన ప్రచురణను శుక్రవారం గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విడుదల చేశారు. అరుదైన ఛాయాచిత్రాలతో పుస్తకాన్ని సంకలనం చేసిన ప్రముఖ చిత్రనిర్మాత బి.నర్సింగ్ రావు, ట్రస్ట్ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బిపి ఆచార్య, బివి పాపారావు, రిటైర్డ్ ఎన్ఐటి ప్రొఫెసర్ పాండురంగారావు, కె శ్రీధర్ రిటైర్డ్ డిజిపి ఎం రతన్ జె ఫూలే ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ట్రస్ట్ చేసిన కృషిని మంత్రి ప్రశంసించారు. సమ్మక్క సారలమ్మ జాతరను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించడానికి అవసరమైన ప్రతిపాదనను సిద్ధం చేయాలని కోరారు.

# మెట్‌పల్లి వార్త

## రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం.

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



రేషన్ డీలర్ల సంఘము ఆద్వర్యంలో శుక్రవారం నుతనం గా ఎన్నికైన మున్సిపల్ ఛైర్ పర్సన్ మైలరపు ల్నిబద్రి ని సంఘము అధ్యక్షులు బత్తుల మురళి ఆద్వర్యం లో పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మా నించారు. అనంతరం చైర్మన్ ల్నిబద్రి మాట్లాడుతూ రేషన్ సరుకులను ప్రజలకు సక్రమంగా పంపిణి చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెరుగైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో కృష్ణ యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ కార్డియాక్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలో నియోజకవర్గ ప్రజలకు హైదరాబాద్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్, కౌన్సిలర్లు హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ ప్రాణ ప్రతిష్ట

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ శ్రీసీతారామ్మాజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం హనుమాన్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా హనుమాన్ కళా రోహన,ప్రాణ ప్రతిష్ట, రామాలయ శిఖర స్థాపన, బలిహరణం,అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజార్నా,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి, ఆలయ కమిటీ అధ్యక్షులు తిపిరెడ్డి జీవన్ రెడ్డి,విడిసి చైర్మన్ పుర్రె రమేష్,నాయకులు దుద్దుల తిరుపతి,లక్కం మహిపాల్, హనుమాన్ దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రామన్న ఆత్మీయ భరోసా

ముస్తాబాద్ ప్రభాత వార్త...



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం వలన 93 మంది ఆటో డ్రైవర్లు మృతి చెందారు.అవునూరు గ్రామములో నిర్వహించిన రామన్న ఆత్మీయ భరోసా కార్యక్రమములో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పొన్నాల పద్మారెడ్డి ఆగ్రహానికి గురయ్యారు.ఈ కార్యక్రమములో 25 మంది ఆటో డ్రైవర్లకు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ కార్డులు,పంపిణీ చేశారు.ముస్తాబాద్ మండల ఆటో యూనియన్ అధ్యక్షులు కోటగిరి కనకయ్య మాట్లాడుతూ వీర్నపల్లి మండలం అడవి పదిరేకు చెందిన ఆటో డ్రైవర్ నాంపల్లి సతీష్ ఆటో నడవక ఆత్మాహత్య చేసుకున్నాడు.సతీష్ కుటుంబానికి కేటీఆర్ అండగా నిలిచాడు.అప్పటి నుండి ప్రతి ఆటో డ్రైవర్ కి కేటీఆర్ 5 లక్షల ప్రమాద భీమా చేయించి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమములో ఆవునూర్,రామలక్ష్మణ పల్లె,తుర్కపల్లె సర్పంచులు,గ్రామశాఖ అధ్యక్షులు నాయకులు,యూత్ సభ్యులు,కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల పంపిణీ

ముస్తాబాద్ ప్రభాత వార్త..



.ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో సర్పంచ్ మట్టవెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఉజ్వల యోజన పథకంలో అర్హులైన లబ్ధిదారులకు సిలిండర్ లు పంపిణీ చేశారు.పేద మహిళల కోసం తీసుకువచ్చిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపీకృష్ణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్, సరోజ ఇండియన్ గ్యాస్ డీలర్ దామోదర్ రావు,శ్రీనివాస్ రావు, మెంగని మహేందర్,పున్నం అనిల్, రాంగోపాల్,కళ్యాణ్,ఉపసర్పంచ్ విజయ

## నేడు ముల్కనూర్ లో మెగా వైద్య శిబిరం

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 20(ప్రభాతవార్త)

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచనలతో శనివారం రోజున హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య తెలియజేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించబడుతుందని, ఈ శిబిరంలో జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి ఎనిమిది విభాగముల స్పెషలిస్ట్ వైద్యులు జనరల్ మెడిసిన్, ఎముకల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, చర్మ వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చెవి ముక్కు గొంతు, పిల్లల వైద్య నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులు సేవలందిస్తారని తెలిపారు. ఉచితంగా అవసరమైన మందులు, పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు ఈ వైద్య శిబిరంలో లభించే సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు జ్యోష్న, రెహమాన్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు ఊస కోయిల ప్రకాష్, జక్కుల అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెంతనే చెక్‌డ్యామ్ ఉన్నా తీరని రైతుల గోడు

మోత్కూర్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త;

మోత్కూర్ మండలంలోని బిక్కెరి వాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న మోత్కూర్, కొండగడప, సదర్శాపురం రైతులు ఎండిన పంట పొలాలను చూస్తూ కన్నీరు మున్నీరవుతున్నారు. గంధమల్ల చెరువు నుండి నీటిని విడుదల చేస్తే గాని పంటలు చేతికి అందని పరిస్థితిలు నెలకొన్నాయి. బికేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లు పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందిస్తాయని ఆశించిన రైతులకువెలవెలబోతున్నాయి

## పూడికతీత,మరుగుదొడ్ల పనులు పరిశీలన.



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సామూహిక మరుగుదొడ్లను,పిడర్ ఛానల్ కాలువ పూడికతీత పనులను ఏపీ డి నరసింహులు పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మరుగుదొడ్ల పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఏపీ డి సూచించారు. కాలువలు కబ్జాలకు గురికాకుండా ప్రతి ఒక్క కాలువ పనులు పూర్తి చేయాలని తెలిపారు.గ్రామంలో ఉన్న కాలువలను ఉపయోగంలోకి తీసుకురావడం వలన చెరువులో నీరు నిల్వ ఉంటుందని అన్నారు.గ్రామంలోని ఉపాధి హామీ పనులు చేపట్టడానికి పనులను గుర్తించలన్నారు.ఈ కార్యక్రమంలో గాధగోని సాగర్,ఉపసర్పంచ్ యాస సందీప్,జడల ఆనంద్,సింగం శశి,కదారి రాంరెడ్డి,ధర్మారెడ్డి ప్రశాంత్,బాల్ రెడ్డి,గ్రామ కార్యదర్శి ముదం ప్రశాంత్,టెక్నికల్ అసిస్టెంట్ రాజనర్సు, సుష్మ, ఫీల్డ్అసిస్టెంట్ దేవయ్య, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## కబ్జాలకు మారుపేరుగా ముస్తాబాద్ ఇందిరమ్మ కాలనీరస బాసగా జరిగిన గ్రామ సభ

ముస్తాబాద్ ప్రభాత వార్త..

.ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో చాలా విషయాలు చోటు చేసుకున్నాయి.ప్రధానంగా ఇందిరమ్మ కాలనీలో డబుల్ బెడ్ రూంల గురించి చాలా సేపు వాగ్వాదం జరిగింది.డబుల్ బెడ్ రూములు ఉన్నవారికి కూడా ఒక్కొక్కరికీ రెండేసి ప్లాట్ లు ఉండటం వలన సభ చాలా సేపు గొడవగా మారింది. డబుల్ బెడ్ రూంలు ఉన్నవారికే,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు ఉన్నవారికే ప్లాట్లు ఉండటం నిలువు దోపిడీకి నిదర్శనం అని,గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా 6 ప్లాట్ లను అక్రమించుకున్నారని అన్నారు.ఈ అక్రమ నిర్మాణాలకు మూలం కార్యదర్శి అని సభలో సభ్యులు అన్నారు.సర్పంచ్ కూడా కొత్తగా కొన్ని ప్లాట్లను అమలు చేశారని తెలిందే.వాస్తవానికి కాలనీలో 190 పట్టాలు మాత్రమే ఉన్నాయనీ మిగతా 110 ప్లాట్ లు అక్రమ ప్లాట్ లేనని, ముస్తాబాద్ కి చెందిన సభ్యుడు సభలో కార్యదర్శిని ఈ విధంగా ప్రశ్నించాడు.గ్రామ పంచాయతీ పర్మిషన్ లేనిదే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు,నల్లా కనెక్షన్లు ఇవ్వట్లేదా,కరెంట్ ఇవ్వలేదా అని సభ్యుడు మండిపడ్డాడు.డబుల్ బెడ్ రూంలను కిరాయికి ఇస్తూ అక్రమ ప్లాట్లలో నివాసం వుండటం,మొత్తం ఇప్పటికీ 110 అక్రమ ప్లాట్లు ఉన్నాయనీ తేలింది.ఇక నుంచి అక్రమ ప్లాట్లను వెలికి తీసే పనిలో గ్రామ సభ్యులు ఉంటారని ఈ సందర్భంగా అన్నారు.కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుంటుందని మరికొందరు అన్నారు.ఇలా ఇందిరమ్మ కాలనీ కబ్జాలకు నిలయంగా మారుతోంది.ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని అక్రమ ప్లాట్లను వెలికి తీసి ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని సభలో చర్చించారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణం మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు . శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ బాధ్యతలు జిందం కళ చక్రపాణి , వైస్ చైర్మన్ బాధ్యతలు దార్ల సందీప్ స్వీకరించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిని మరింత కృషి చేస్తానని తెలిపారు. అన్ని వార్డుల అభివృద్ధికి కౌన్సిలర్ల సహకారంతో అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. పట్టణ ప్రముఖులు కౌన్సిలర్లు మర్యాదపూర్వం కలిసి శాలువాతో సత్కరించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నా స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, నాయకులు తదితరులు అభినందనలు తెలిపారు

సిరిసిల్ల వార్త

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడవ రోజులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటరీలు గ్రామంలోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పాక ధర్మపురి, జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు బిక్షమయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే తాగే నీటి స్వచ్ఛత పరిశీలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ హమీద్ ఫాషా, అధ్యాపకులు ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ నేపథ్యంలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాల వద్ద ఈనెల 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 163 బి ఎన్ ఎస్ ఎస్ (సెక్షన్ 144) అమల్లో ఉంటుందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో నిన్నటి రోజున షార్ట్ సర్క్యూట్ తో ఫ్రిడ్జ్ పేలి ఆస్తి నష్టం వాటిల్లింది.ఆనరాశి శ్రీనివాస్ కుటుంబాన్ని పెద్దూరి తిరుపతి పరామర్శించి క్వింటాల్ బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ధైర్యం కోల్పోవద్దని అండగా ఉంటామని బాధిత కుటుంబానికి తిరుపతి మనోధైర్యం కల్పించారు.తిరుపతి వెంట వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్,వార్డ్ మెంబర్ రెడ్డి పరశురాములు, ప్రణయ్,విజయ్ తదితరులు ఉన్నారు.



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని ప్రజలు అందరు తమ సాంప్రదాయాలు, సంస్కృతులను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఆయన ఆలోచనలు, బోధనలు గిరిజన జాతులకు అపారమైన స్ఫూర్తినిచ్చాయని , వారి బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లను విస్మరించి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఉన్నతమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవడానికి మంచి సంస్కృతులు, సాంప్రదాయాలను కొనసాగించాలని తెలిపారు. వారి ఆలోచనలు, బోధనలు, గిరిజన జాతులకు, తెగలకు ఎంతో గొప్ప స్ఫూర్తిని అందించాయని అలాంటి మహనీయుల బాటలో సమాజంలో అందరు కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సాంప్రదాయ వేషధరణ ధరించి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ జయంతిని పురస్కరించుకొని చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు మరియు కళాకారుల పాటలు ప్రత్యేకంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.రాజ్ కుమార్, జిల్లా అధికారులు, గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నూతనంగా ఎన్నికైన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను తపస్ ఉపాధ్యాయ సంఘం నేతలు, ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ వాణి మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఉపాధ్యాయుల కృషితో జగిత్యాల జిల్లా 10వ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉండాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ప్రసాదరావు, కొక్కుల రాజేష్, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వీ రాజశేఖర్, ఆయిల్నేని నరేందర్ రావు, బి దేవయ్య మలహర్రావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నల పూర్ణచందర్, కొండూరి



రజినీకాంత్, రఘునందన్, జి రామకృష్ణ, గంగారెడ్డి, తుల సంజీవరావు, గంగారెడ్డి, ప్రదీప్, ప్రవీణ్ రావు, కాళిదాస్, దువ్వ రవీందర్, గంప కిరణ్, కొక్కుల రమేష్, తిరుమల్ రెడ్డి, రాజేందర్, సురేష్, రాజేశ్వర్, రవి, అశోక్, డి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రవి, పిడుగు భాస్కర్, చుక్క కిరణ్, ఠాకూర్ బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి శోభాయాత్ర

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో భాగంగా మడేలేశ్వర స్వామి దేవాలయం వద్ద హిందూ ధర్మ ధ్వజాన్ని ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్ ఆవిష్కరించి శోభాయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన శివాజీ అత్యంత బలవంతమైన మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి హిందూ ధర్మ రక్షణ కోసం జీవితాంతం కృషి చేసి హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించాడని తెలిపారు. ప్రతి ఒక్కరు శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మంచినీళ్ల బావి నుండి తాసిల్ చౌరస్తా వరకు నిర్వహించిన శోభాయాత్రలో కాషాయ ధ్వజాలు ధరించిన యువకులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. జై భవాని వీర శివాజీ నినాదాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర సంఘచాలక్ జీడిగే పురుషోత్తం, బిజెపి నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి, కొండ లక్ష్మణ్, కౌన్సిలర్లు అరవ లక్ష్మి ఏసిఎస్ రాజు, సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, గట్టపెల్లి జ్ఞానేశ్వర్, బడుగు పద్మ రాజేందర్, పులి శ్రీధర్, గాజుల రాజేందర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పద్మాకర్, సంతోష్, బిజెపి సీనియర్ నాయకులు సీపెల్లి రవీందర్, ఆంకర్ సుధాకర్, చంద్రశేఖర రావు, కిషోర్ సింగ్, బిట్టు, చత్రపతి యువసేన సభ్యులు గోయిల్కార్ మహేందర్, భరత్, సుమన్, గణేష్, లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** వృద్ధ తల్లి దండ్రులను నిరా దరిస్తున్న కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్లలోని వివిధ మండలాలకు చెందిన వృద్ధులు చేసిన ఫిర్యాదులపై వారి కొడుకులను పిలిపించి వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు, నిరాధరణకు గురిచేస్తే సంబందించిన ఆర్డీవోలు 6మాసాల జైలు శిక్ష తో పాటు, తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని ఆ కొడుకులను హెచ్చరించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల లో కొందరికి పడ్డ శిక్ష లను వివరించారు. అనంతరం వారు స్టాంప్ పేపర్ పై ఒప్పంద పత్రాలు రాసిచ్చి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు.




## తెలంగాణ ఉద్యమకారులకు తీపి కబురు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

ఆనాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొనీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ తీపి కబురు అందించారు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తమ సర్వసమును ధారబోసి కేసుల పాలైన జైలు పాలైన ధర్నాలు రాస్తారోకాలు బైండోవర్ కేసులు పాలైన ఉద్యమకారులకు గుర్తింపు లభిస్తుందని ఈ నెలలోనే సబ్ కమిటీ వేయడం జరుగుతుందని వారు స్వయంగా శుక్రవారం ప్రకటించడం జరిగినది ఉద్యమకారులకు శుభ పరిణామంగా భావిస్తూ ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం తరఫున కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు జవ్వాజి శంకర్ ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు ఉపాధ్యక్షులు, రాగుల రాజు, అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ కుమార్. పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో జగిత్యాల ఆర్డీవో కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను రైతులకు త్వరగా ఇవ్వాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసీల్దార్ లు రామ్మోహన్, వరందన్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలంలోని నాయకపు గూడెం గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి శుక్రవారం జగిత్యాల శాసనసభ్యులు హాజరైనారు సారంగాపూర్ మండలం నాయక గూడెం సర్పంచ్ కొత్తూరీ పుష్పనాథ్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పుష్పనాథ్ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ముఖ్య అతిథిగా హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తో నేడు సాధ్యం అయిందని అన్నారు. అర్హులైన అందరికీ రెండవ విడత లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల రాజేందర్రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వరి, మాజీ ఉపసర్పంచ్ ఏలూరి గంగారెడ్డి రవీందర్ గంగారెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏషియన్ పెయింట్స్ కార్మికులపట్ల యజమాన్యం నిరక్ష్యం వద్దు

## 4వ రోజుకు చేరిన ఓనర్లు, డ్రైవర్ల సమ్మె

మానకొండూర్, ప్రభాతవార్త:




ఏషియన్ పెయింట్స్ కార్మికుల పట్ల యజమాన్యం నిరక్ష్యం వహించ వద్దని వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ , సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొన్నం రవి డిమాండ్ చేశారు. సదాశివ పల్లి లోని ఏషియన్ పెయింట్స్ ఎదుట ఓనర్లు డ్రైవర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపడుతున్న సమ్మె శుక్రవారం నాలుగు రోజులకు చేరింది. సమ్మె చేపడుతున్న కార్మికులకు కార్మిక నేతలు ఎడ్ల రమేష్, పున్నం రవి సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని ఏషియన్ పెయింట్ డీలర్షిప్ కింద 60 మంది డ్రైవర్లు సొంత వాహనాలు పెట్టి హమాలి, సరుకు రవాణా పెయింట్స్ దుకాణాలకు గత 10 సంవత్సరాల నుండి చేస్తున్నామని, డ్రైవర్లు చేస్తున్నటువంటి హమాలి లోడింగ్ అన్లోడింగ్ డ్రైవింగ్ చార్జీలు ట్రాన్స్పోర్టర్స్ కంపెనీ పద్ధతి ప్రకారం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క వాహనం మీద నెలకు రూ.2800/ ట్రాన్స్పోర్టరు కమిషన్ ను తీసుకుంటాడు.లోడింగ్ హమాలి డ్రైవర్స్ కి చెల్లించకుండా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దుకాణాల వద్ద హమాలి చార్జీలు డ్రైవర్స్ ముందు చెల్లించి తరువాత బిల్లులు తీసుకోవాలి. వాహనాలకు డీజిల్ విషయంలో ట్రాన్స్పోర్ట్ నచ్చిన బాంక్ లో పోసుకోవాలి, బిల్లులో డీజిల్ ఖర్చు బిల్లులు ఇష్టమున్న తరహాలో కట్ చేస్తున్నారని తెలిపారు. డ్రైవర్స్ లకు కంపెనీ నుండి ఎం సదుపాయాలు వస్తున్నాయి అనేది తెలుపకుండా తీరని శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో కార్మిక శాఖ జోక్యం చేసుకొని సమ్మె డిమాండ్స్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. 15 రోజులు ముందు ఏషియన్ పెయింట్ యజమాన్యంకు డిమాండ్ల నోటీసు ఇవ్వడం జరిగింది.నోటీస్ తీసుకోకుండా చించి వేశారు. యాజమాన్యం పోటీ కార్మికులు ఇతర వాహనాలను లోడింగ్ అన్లోడింగ్ చేయడానికి వాహనాలను సమకూర్చడం సరైంది కాదన్నారు. యజమాన్యం చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కామల్ల మహిపాల్, కార్యదర్శి కీసర మల్లేశం, కోశాధికారి ఉత్తమల్ల వెంకటేష్ ,ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, సహాయ అన్ కార్యదర్శి మూగ తిరుపతి ,కమిటీ సభ్యులు మహేష్,వెంకటేష్, భాస్కర్, రాజు నాని ,రాజేందర్, మధు, అనిల్ ,కనకయ్య ,శ్రీకాంత్ 60 మంది డ్రైవర్లు పాల్గొన్నారు

# వెన్నెముక చికిత్సలో నూతన ఒరవడి : డాక్టర్ మధుకిరణ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:




వెన్నెముక సమస్యలతో బాధపడే రోగులకు అత్యాధు నిక సాంకేతికతతో కూడిన చికిత్సను యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ లో అందిస్తూ, క్లిష్టమైన సర్జరీలను విజయ వంతం చేస్తున్నామని ప్రముఖ స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ తెలిపారు.శుక్రవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లోడాక్టర్ మధుకిరణ్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..12 ఏళ్లకు పైగా అనుభవంతో మినిమల్లీ ఇన్వాసివ్, ఎండోస్కోపిక్ వెన్నెముక సర్జరీలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్సను హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులోకి తెచ్చారనీ తెలిపారు.భారతదేశంలో వెర్టిబ్రల్ బాడీ టెదరింగ్, యాంటిరియర్ స్కోలియోసిస్ కరెక్షన్ సర్జరీలు చేస్తున్న అతికొద్ది మంది వైద్యులలో తాను ఒక్కరిని పేర్కొన్నారు.ఈ పద్ధతుల ద్వారా వెన్నెముక వంకర ఉన్న చిన్న వయస్సు రోగులకు ఎముకలను అతికించాల్సిన అవసరం లేకుండానే, వెన్నెముక అవశ్యతను కాపాడుతూ చికిత్స చేయవచ్చన్నారు. ఎఐ ఆధారిత ప్లానింగ్, రియల్‌టైమ్ నావిగేషన్ ఉపయోగించి కాబ్ యాంగిల్ తగ్గించడంలో 70 శాతానికి పైగా విజయవంతమైన ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు.మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీతో త్వరిత ఉపశమనంసాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే, ఆధునిక చికిత్సల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.సర్జరీ సమయంలో రక్తస్రావం 90 శాతం వరకు తగ్గుతుందన్నారు.వేగంగా కోలుకోవడంతో పాటు ఇన్ఫెక్షన్ల భయం 1 శాతం కంటే తక్కువగా ఉంటుందన్నారు.రోగులు ఆపరేషన్ జరిగిన రోజే డిశ్చార్జ్ అయ్యి, కొద్ది వారాల్లోనే వారి పనుల్లో పాల్గొనచ్చని తెలిపారు.డిస్క్ సమస్యలు, వెన్నెముకలో నరాలు నొక్కబడటం వంటి సమస్యలకు చిన్న గాటుతోనే పరిష్కారం లభిస్తుందన్నారు.క్లిష్టమైన కేసులలో నైపుణ్యంగతంలో విఫలమైన సర్జరీలను సరిదిద్దడం మల్టీలెవల్ ఫ్యూజన్స్, తీవ్రమైన వెన్నుముక గాయాలు,కణితుల వంటి అత్యంత క్లిష్టమైన కేసులను సమర్థవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. సర్జరీ సమయంలో నరాలకు హాని జరగకుండా ఖిన్యూరోమానిటరింగ్ఖి వంటి భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు చెప్పారు.నా లక్ష్యం కేవలం వెన్నెముకను సరిచేయడం మాత్రమే కాదు, పేషెంట్ లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారు మళ్లీ మునుపటిలా చురుగ్గా ఉండేలా చూడటం అని వాక్యానించారు.గత మూడు దశాబ్దాలుగా యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, హైటెక్ సిటీలలో అత్యాధునిక వసతులతో సేవలందిస్తున్నట్లు వివరించారు..ప్రెస్ మీట్‌లో యశోద ప్రతినిధులు సింహరాజు శ్రీనివాస్, శ్రావణ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు...

# వైద్య శాఖ ఆధ్వర్యంలో హెపటైటిస్ బి టీకా,దంత శిబిరాలు

**-డిప్యూటీ డీఎంహెచ్ఓ డా॥ బి రాజ్ గోపాల్ రావ్**

చిగురుమామిడి, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది హెపటైటిస్ బి టీకా కార్యక్రమాన్ని శుక్రవారం రోజున డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజ్‌గోపాల్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ అత్యంత కీలకమని, హెపటైటిస్ బి వంటి సంక్రమణ వ్యాధుల నుండి రక్షణకు టీకాలు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు.అలాగే పాఠశాల పిల్లల ఆరోగ్య పరిరక్ష ణలో భాగంగా చిగురుమామిడి మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబివి పాఠశాలలను సందర్శించి దంత శిబిరాల నిర్వహ ణను పరిశీలించారు. విద్యార్థులకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పించి, అవసరమైన చికిత్సలు అందించారు.జిల్లా కలెక్టర్, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ సూచనల మేరకు రేకొండ సబ్ సెంటర్‌లో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ ద్వారా ప్రజలకు వివిధ వైద్య నిపుణుల సేవలు అందించబడినవి.సర్పంచ్ అల్లెపు సంపత్, పంచాయతీ పాలక వర్గ సభ్యులు, జిపి కార్యదర్శి గోదారి అజయ్ కుమార్, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధి లోగల జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో పునరుద్ధరణ పనులను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన గురించి పలు సూచనలు ఇచ్చారు. బిర్లా ప్లాంటోరియం నుండి సప్లై చేయబడిన ఇన్ఫినిటీ వెల్ , డిఎన్ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్ లను పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేయబోయే ప్రతి ఎగ్జిబిట్ గురించిన పూర్తి సమాచారం ప్రదర్శించాలన్నారు. విద్యార్థులు మ్యూజియంని సందర్శించి విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుని వెళ్లేలా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి మ్యూజియంను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని సైన్స్ అధికారులను ఆదేశించారు.జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## టీజీఆర్టీసి ఆర్ఏఓగా రవి కుమార్

కరీంనగర్ హెల్త్, ప్రభాతావార్త:



కరీంనగర్ రీజియన్ అకౌంట్స్ ఆఫీసర్ గా పి.రవి కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్.భూనతిరెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) పి.మల్లేశం లను మర్యాద పూర్వకంగా కలిశారు. రవి కుమార్ ఆర్మూర్ డిపో మేనేజర్‌గా పని చేస్తూ, అకౌంట్స్ ఆఫీసర్‌గా కరీంనగర్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయ నకు అకౌంట్స్ ఆఫీసర్ కార్యాలయ సూపర్వైజర్‌లు కిరణ్, వేణుగోపాల్, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికే శుక్రవారం సభ

**-సిడిపిఓ సబిత**



**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :** మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని సిడిపిఓ సబిత అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి మహిళ, గర్భిణీ, బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరై, వారి సమస్యలు ఏవైనా ప్రస్తావించవచ్చన్నారు. సభలో జరిగే చర్చల ద్వారా మానసిక ఉత్తేజం కలుగుతుందని, సభకు హాజరయ్యే ఆరోగ్యశాఖ, అంగన్వాడీ సిబ్బంది ద్వారా సమస్యల తక్షణ పరిష్కారం లభిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో సృజనాత్మకతతో కూడిన ప్రాథమిక విద్య లభిస్తుందన్నారు. మెడికల్ ఆఫీసర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం శ్రీమంతాలు, అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, బిసి సతీష్, ప్రతం రాజేందర్, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్‌లు, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.




## సమాచార హక్కు చట్టంతో ప్రయోజనం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** ప్రజలకు ప్రభుత్వ, ఇతర సమాచారాలు తెలుసుకోవడానికి సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందని, దీనివల్ల ఎంతో ప్రయోజనం ఉందని హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో ఆర్డీఓ కార్యాలయంలో యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ కాంపెయిన్ తెలంగాణలో భాగంగా ఆర్టీఐ క్యాలెండర్ సమాచార పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇలాంటి సమాచారం ప్రభుత్వం నుండి కావలసిన ఈ చట్టం ద్వారా ప్రజలు పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యాలయాల అధిపతులు క్యాలెండర్ ను పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్, హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత,



ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, సివిల్ సర్జన్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, ఇరిగేషన్ డివిజన్ సూపరిండెంట్ గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ కాంపెయిన్ తెలంగాణ జిల్లా కన్వీనర్, గూడూరి స్వామి రెడ్డి, బిసి ఉద్యమ నాయకుడు గజవెల్లి మధుసూదన్, కాంగ్రెస్ పిసిసి మెంబర్, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి, తులసి లక్ష్మణ మూర్తి, కొన్నె సమ్మిరెడ్డి, యాల్ల రాజేశ్వర్ రెడ్డి, గూడూరి చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ఛలో సెక్రటేరియట్...

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**





ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా హుజురాబాద్ డిపో ముందు ఛలో సెక్రటేరియట్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 24వ తేది (మంగళవారం) మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించతలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 సంవత్సరానికి సంబంధించిన పేస్కేల్‌ను 30 శాతం పర్మనెంట్‌గా అమలు పరచాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాల (యూనియన్ల) ఎన్నికలు నిర్వహించి, వాటిని పునరుద్ధరించాలని, పదవీ విరమణ, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, విధుల్లో మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందుకే సర్కార్‌పై సమరం పేరుతో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ టీఎస్ సింగ్, కో చైర్మన్ సాధుల కిషోర్, అంబాల రాజు, పి. రాంబాబు, ఎం. అశోక్, కె. వెంకన్న, వి. తిరుపతి, జి. వీరయ్య, సిహెచ్. కమలాకర్, జి. శ్రీనివాస్, పి. యాదగిరి, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


# మరుగు దొడ్ల నిర్మాణంలో భారీ అవినీతి..

### రూ.30 లక్షలకు పైగా దుర్వినియోగం..



**కమలాపూర్: ప్రభాత వార్త.** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో భారీ అవినీతి జరిగినట్లు అధికారిక విచారణ నివేదికలో తేలింది. కేంద్ర ప్రభుత్వ పథకమైన స్వచ్ఛ భారత్ మిషన్ ఐహెచ్హెచ్ఎల్ కింద 201618 మధ్య వందలాది మరుగుదొడ్లు నిర్మించినట్లు రికార్డుల్లో చూపించి, వాస్తవానికి నిర్మాణాలు జరగకుండానే ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు వెల్లడైంది. విచారణ నివేదిక ప్రకారం, 286 మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.34.32 లక్షలు ఖర్చుయినట్లు రికార్డుల్లో నమోదు చేయగా, మరో 167 మరుగుదొడ్లకు రూ.20.04 లక్షలు విడుద లయ్యాయి. అయితే, వాస్తవ పరిస్థితిని పరిశీలిస్తే సుమారు రూ.30.44 లక్షల వరకు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయింది. ఈ అవకతవకలపై ఫిర్యాదు చేసిన పుల్ల అన్వేష్ విజ్ఞప్తి మేరకు, డిఆర్డిఎ ఆదేశాలతో 8 మంది అధికారులు గ్రామంలో సమగ్ర విచారణ చేపట్టారు. విచారణ అనంతరం రూపొందించిన నివేదిక కాపీని ఫిర్యాదుదారునికి అందజేశారు నివేదికలో పలు అక్రమాలు స్పష్టంగా నమోదు చేశారు. నిర్మాణాలు పూర్తికాకముందే బిల్లుల సమర్పణ, తప్పుడు నివేదికలు తయారు చేయడం, లబ్ధిదారుల పేర్లతో అక్రమ డ్రా మంజూరైన నిధులు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందకపోవడం వంటి లోపాలు చోటుచేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నారు. లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాస్తవంగా డబ్బులు అందకపోయినా, తీసుకున్నట్లు ప్రభుత్వ రికార్డుల్లో ఉండటంతో వారు రెంటికి చెడిన మిగిలారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పుల్ల అన్వేష్ మాట్లాడుతూ, అవినీతికి పాల్పడ్డ అధికారులు, సంబంధిత సర్పంచ్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, దుర్వినియోగమైన నిధులను తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని కోరారు.



### ప్రభుత్వ చర్యలపై అంచనాలు:

ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. నివేదిక ఆధారంగా బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని సమాచారం. అభివృద్ధి పేరుతో జరిగిన ఈ అవినీతి కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, ప్రజాధనానికి రక్షణ కల్పించే దిశగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తిగా మారింది.

## మృతురాలు కుటుంబానికి ప్రణవ్ బాబు పరామర్శ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొమురవెల్లి ఉదయలక్ష్మి కుటుంబాన్ని శుక్రవారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు. ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు ఉదయలక్ష్మి, కుటుంబ సభ్యులు విజయ్, రఘువీర్, సత్యనారాయణ, ప్రభాకర్, జయప్రకాష్, జగదీశ్వర్, విజయ్, వేణు, రవి, రాజ్ కుమార్, సొల్లు బాబు తదితరులు ఉన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షులుగా తాటిపాముల శ్రీనివాస్ నియామకం

**వీణవంక, ప్రభాత వార్త:**



జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘానికి వీణవంక మండలానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమాకం అయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, ప్రధాన కార్యదర్శి జక్కుల భూమన్న, కోశాధికారి బొంగోని మధు, వివిధ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

## అంగన్ వాడిలో దుస్తుల పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని రెడ్డిపల్లి అంగన్ వాడి సెంటర్ - 2 లో విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్ వాడి సెంటర్ కు చేర్పించాలని, ఎందుకంటే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం తో పాటు నాణ్యమైన విద్య క్రమశిక్షణతో పాటు పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్ వాడి సెంటర్ లో చేర్పిచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సరిత, ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి రాజు, వార్డ్ మెంబర్ లు ఉయ్యాల నాగరాజు, పోతుల శ్రీలత చిన్నస్వామి, అనిల్, వడ్డేపల్లి సుజాత, గుంటి తిరుపతి, అంగన్ వాడి ఆయమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన లాప్రోస్కోపిక్ సర్జరీ విజయవంతం

పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన ఘనత సాధించారు. పట్టణానికి చెందిన 33 ఏళ్ల మహిళ తీవ్రమైన కడుపునొప్పితో ఆసుపత్రికి రాగా, గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక పరీక్షలు నిర్వహించి ఆమె ఎడమ అండాశయంలో 'డెర్మాయిడ్ సిస్ట్' ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి తీవ్రతను గమనించి, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అత్యాధునిక లాప్రోస్కోపిక్ పద్ధతిలో అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ఆ గడ్డను విజయవంతంగా తొలగించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ అమరసింహ రెడ్డితో పాటు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి బృందం పాల్గొంది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో,



అత్యాధునిక లాప్రోస్కోపిక్ సర్జరీలు, యూరాలజీ, రూట్ కెనాల్, కంటి శస్త్రచికిత్స లు, ఫిజియోథెరపీ, ప్రసూతి మరియు ఆర్థో సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సేవలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను సంప్రదించవచ్చని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

ఆటో డ్రైవర్ కుటుంబం ఆవేదన

గోదావరిఖని, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో దాదాపు 10 క్వింటాళ్ల పత్తితో పాటు ఇల్లు సగభాగం దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు గ్రామస్తులు తెలిపారు. గోలివాడకు చెందిన ఎండి ఖజామియా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. జీవనోపాధి కోసం పండించిన పత్తిని ఇంట్లో నిల్వ ఉంచగా, అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. ఇంటి పైకప్పు, గోడలు సగం వరకు కాలిపోయాయి. గ్రామస్తులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ పత్తి పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న రెవెన్యూ ఆర్.ఐ, వ్యవసాయ అధికారులు



సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. పంటతో పాటు ఇంటి భాగం దగ్ధం కావడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# హాకా రైతు సేవా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాతవార్త:
ఓదెల మండలం గుండ్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా రైతు సేవా కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారుముందుగా గుండ్లపల్లి గ్రామానికి ప్రారంభోత్స వానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావును హాకా కేంద్రాల నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ పుప్పాల స్వప్న



శంకర్, పిట్టల ఎల్లయ్య పల్లి సర్పంచ్ పిట్టల రవికుమార్, పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామంలో శుక్రవారం ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన గ్రామ సమైక్య భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కుంటూరి అంజమ్మలక్ష్మణ్, ఉప సర్పంచ్ కోరుకంటి హరికిషన్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ హరికిషన్ మాట్లాడుతూ గ్రామ సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు స్వయం సహాయక సంఘాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ఒక కేంద్రంగా మారుతుందని, అలాగే భవన నిర్మాణం పూర్తయ్యాక గ్రామానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నలిగేటి సతీష్, గుసుకంటి జనార్ధన్, కొట్టె సంజీవ్, రేషవేణి శ్రీనివాస్, తోట శంకరయ్య, మల్లేశం, మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్, పేర్క స్వప్న, రజిత, విజయ, శ్యామల మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయనిర్ధారణ పరీక్షలు

వెంకటాపురం ప్రభాతవార్త:
వెంకటాపురం మండలంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ పరీక్షలు, మొబైల్ ఎక్స్ రే, తెమడ సేకరణ పరీక్షలు జిల్లా వైద్య అధికారి డాక్టర్ గోపాల్ రావు ,క్షయ ప్రోగ్రాం అధికారి చంద్ర కాంత్ సూచనల ప్రకారం ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించినట్లు వైద్య అధికారులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ నిషాద్ రఫీక్ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే అందిస్తున్నారని అన్నారు. మూడో వార్డులో కాలనీ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ మల్లయ్యకు కలెక్టర్ శ్రీహర్ష తన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తిస్థాయి సహకారం అందించాలని చైర్మన్ కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ.. పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, అవసరమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని హామీ ఇచ్చారు.

# పెద్దపల్లి వార్త

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులను కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో జిల్లా నుండి 20 మంది విద్యార్థులు పాల్గొనగా, జూలపల్లికి చెందిన బదుగు సందీప్ జిగ్ జాగ్ వాకింగ్‌లో ప్రథమ బహుమతి, కమాన్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎదునూరి పౌర్ణమి చెస్ పోటీలో ప్రథమ బహుమతి సాధించారు. అలాగే రాంపికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కటకం శ్రీరామ్ చరణ్ పరుగుపందెంలో ప్రథమ బహుమతితో పాటు మ్యూజికల్ చైర్, జిగ్‌జాగ్ వాకింగ్‌లో ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ కలెక్టర్ వారితో ముచ్చటించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, ఐఈ కోఆర్డినేటర్ జి. కవిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శత రుద్ర మహాయాగం పోస్టర్ విడుదల

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆశ్రమం లో మార్చి 13నుండి 15.వరకు జరిగే శత రుద్ర మహా యాగం వాల్ పోస్టర్ ను పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు. చేతుల మీదుగా శుక్రవారం విడుదల చేశారు. తదనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ శత రుద్ర మహా యాగం ద్వారా ఈ ప్రాంత మంత ఆధ్యాత్మిక వాతా వరణం కలిగి అందరు సుఖ సంతోషాలతో ఉండాలని,, లోక కల్యా ణార్థం జరిగే ఈ దైవ కార్యక్రమం లో ప్రజలు అందరు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు అలాగే తన వంతు సహాయ సహకారం అందిస్తానని ఆశ్రమ అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నామని చెప్పారు..ఈ కార్యక్రమం లో ఆశ్రమ పీఠాధిపతులు బసవత్తుల రాజ మౌళి శ్వర స్వామి. కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్.. మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, . స్థానిక సర్పంచ్ సర్పంచ్ బంగారి రమేష్ గోవర్ధన శాస్త్రి. మునిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు ఒక మంచి అవకాశం లభించింది. సాక్సెస్ ప్రాజెక్ట్స్ ఎల్.ఎల్.పి కంపెనీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఫిబ్రవరి 24, మంగళవారం నాడు జిల్లా ఉపాధి కార్యాల యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళా ద్వారా మొత్తం 51 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 50 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, ఒక మార్కెటింగ్ మేనేజర్ పోస్టు ఉన్నాయి. ఈ ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ చదివిన వారు అర్హులు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 36 ఏళ్ల మధ్య ఉండాలి. ఆసక్తి గలవారు తమ విద్యా ర్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఫిబ్రవరి 24న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి నూతన కలెక్టరేట్ భవనంలోని రూమ్ నెంబర్ 233 (మొదటి అంతస్తు) లో సంప్రదించాలి. ఇతర వివరాల కోసం 8985336947 లేదా 8121262441 నంబర్లను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కు యువకుడు ఎంపిక

చొప్పదండి, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట కు చెందిన తువ్వ ప్రశాంత్ రాష్ట్రస్థాయి 2వ ఎడిషన్ సీఎం కప్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో పురుషుల జట్టులో ప్రశాంత్ పాల్గొంటారని ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రశాంత్ ను, ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ ను గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం, ఉప సర్పంచ్ కళ్లెం రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి,ప్రభాతవార్త:



యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం పొందడంతో పాటు జీవితంలో వచ్చే ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి పెంపొందుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మేడిపల్లి మండలం క్రికెట్ ప్రియం లీగ్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ మాట్లాడిన ఆయన, ఆటలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచినా ఓడినా క్రీడాస్ఫూర్తిని నిలబెట్టుకోవాలని సూచించారు. ఇటీవల వేములవాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి క్రీడాకారులు వెళ్లడం ద్వారా పరస్పర స్నేహభావం పెరిగి, ఐక్యత బలపడుతుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "సీఎం కప్" పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 45కు పైగా క్రీడలను ఈ పోటీలలో ప్రవేశపెట్టి గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ముఖ్యమంత్రి క్రీడల పట్ల చూపుతున్న మక్కువకు ఉదాహరణగా ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీని హైదరాబాద్‌కు ఆహ్వానించి, స్వయంగా ఫుట్‌బాల్ ఆడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అలాగే రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. యువత క్రీడల వైపు మళ్లి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.వేములవాడ, కోరుట్ల ప్రాంతాల్లో క్రీడాకారుల అభివృద్ధి కోసం 5 ఎకరాల స్థలం కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న బండపల్లి సర్పంచ్

### ఆడపిల్లల పెళ్లికి 5016 రూపాయల ఆర్థిక సాయం

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం బండపల్లి గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు, గ్రామంలో ఆడపిల్లల పెళ్లిలు జరుగుతే 5016 రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో మొదటిగా జరుగుతున్న రెండు ఆడపిల్లల పెళ్లిలకు 5016ల చొప్పున ఆర్థిక సహాయాన్ని శుక్రవారం రాత్రి అందజేశారు, గ్రామానికి చెందిన గడ్డం మమత మనోహర్ రెడ్డి ల కూతురు అద్విక రెడ్డి, దర్శనాల సత్తయ్య మాధవి ల కూతురు శ్వేత ల వివాహం శనివారం జరుగుతుండగా ముందస్తుగా ఆడపిల్లల పెళ్లిలకు సర్పంచ్ మల్లేశం ఆర్థిక సహాయం అందజేశారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ మల్లేశం ను గ్రామస్తులు అభినందించారు. నాయకులు మహమ్మద్ అజీమ్, అంబాల దాసు, లక్ష్మారెడ్డి, గసికంటి రాజు,న్యాత సుమన్, అన్వర్, రాజిరెడ్డి, శేఖర్, మల్లేశం, తిరుపతి రెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు అగ్ని వీర్ పరీక్షల కోసం ఉచిత శిక్షణ

### ఈనెల 23 లోపు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగిరి ప్రభాతవార్త

జిల్లాలో ఆసక్తి గల యువతకు అగ్ని యూపిహెచ్ఎస్ పరీక్షల సన్నద్ధం అయ్యేందుకు వీలుగా 90 రోజుల పాటు శారీరక ,లిఖిత పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువతకు సైన్యంలో చేరే అర్హత సాధించేందుకు "అగ్నివీర్ యూపీహెచ్ఎస్ శిక్షణ పథకం – 2026" కార్యక్రమ ద్వారా అగ్నివీర్ అభ్యర్థులకు పూర్తి స్థాయి శారీరక లిఖిత పరీక్షల శిక్షణ అందిస్తున్నామని, ఈ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్, మెడికల్ పరీక్షల అవగాహన, రాత పరీక్ష కోచింగ్, గ్రౌండ్ ప్రాక్టీస్, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆసక్తిగల యువత ఫిబ్రవరి 23 లోపు తమ పేర్లు ఉచిత శిక్షణ కోసం రిజిస్టర్ చేసుకోవాలని, ఫిబ్రవరి 25న దరఖాస్తు చేసుకున్న వారికి మెడికల్ పరీక్షల నిర్వహించి (సెంటినరీ కాలనీ రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో) శిక్షణ కొరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఒకటి నుంచి మే 31 వరకు శిక్షణ నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలని వీరి వయస్సు 17.5 నుండి 22 మధ్యలో ఉండాలని అన్నారు.శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజనం, శిక్షణ తరగతులు, గ్రౌండ్ ప్రాక్టీస్, స్టడీ మెటీరియల్అందించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత తేదీలలో రుద్రమదేవి స్టేడియం, సెంటెనరీ కాలనీ, రామగిరి నందు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు, తమ వెంట ఆధార్ కార్డు పదవ తరగతి మేమో, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని మరిన్ని వివరాలకు 9573688952,9949725997,8106807784, నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు. జిఎం కార్యాలయంలో ఆర్ జి త్రీ జీఎం.సుంకర మధుసూదన్, పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ కె ప్రవీణ్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ఐఎన్టియు సి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఉడుత శంకర్ యాదవ్, పోస్టర్ ను ఆవిష్కరించారు.



# చొప్పదండి వార్త



## 23న ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు జాబ్ మేళా

మల్యాల,/ ప్రభాతవార్త జగిత్యాల

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించేందుకుగాను ఈ నెల 23న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు, ఎం జి బి మోటార్ మరియు ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్ లో ఉన్న 23 ఉద్యోగాల భర్తీకై ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అభ్యర్థులు ఐటిఐ, ఐటిఐ డీజిల్ మెకానిక్, ఐటిఐ ఎలక్ట్రిషన్,లో డిప్లమా డిగ్రీ అర్హతలు కలిగిన నిరుద్యోగులు తమ దరఖాస్తు అర్హత సర్టిఫికెట్లతో ఈనెల 23న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటలకు జగిత్యాల కలెక్టరేట్లో జిల్లా ఉపాధి కార్యాలయం రెండవ అంతస్తు రూమ్ నెంబర్ 218 లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

## నేడు తాటిపల్లి ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ సరఫరా కు అంతరాయం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం తాటిపల్లి 33/ 11 కే వి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఈనెల 21న శనివారం విద్యుత్ మరమ్మత పనులను చేపడుతున్నందున, మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మల్యాల విద్యుత్ ఏ ఈ దయానంద్ తెలిపారు, దీనివలన విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని తాటిపల్లి ,లంబాడిపల్లి గ్రామాల వినియోగదారులకు వ్యవసాయభావులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## భూములు కోల్పోతున్న వారి దరఖాస్తుల స్వీకరణ

మల్యాల/ ప్రభాతవార్త



జాతీయ రహదారి 563 నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం లో భాగంగా, భూములు కోల్పోతున్న మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని దరఖాస్తు చేసుకొని వారి వద్ద శుక్రవారం జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ గౌడ్ భూములకు సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను స్వీకరించారు, అంతేకాకుండా సంబంధిత భూ నిర్వాసితులకు అవగాహన కల్పించారు, ఇప్పటివరకు అవార్డు కాపీలను పొందకుండా కనీసం దరఖాస్తు చేసుకోకుండా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న పలువురు ఈ సందర్భంగా ఆర్డీవోకు తమ భూమికి సంబంధించిన వివరాలతో సుమారు 25 మంది దరఖాస్తులు సమర్పించుకున్నారు, వీటిపై ఆర్డిఓ డాక్యుమెంట్లను పరిశీలించి చర్చించారు, కాగా,వీటిపై విచారణ అనంతరం అవార్డు కాపీలు అందజేస్తామన్నారు, అవార్డు కాపీలు పొందినట్లయితే నష్టపరిహారానికి అర్హులవుతారని పేర్కొన్నారు, కార్యక్రమంలో మల్యాల తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు

## కౌన్సిలర్లకు సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త;



మున్సిపల్ ఎన్నికల్లో చొప్పదండి గౌడ సామాజిక వర్గానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి తిరుపతి లను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర మల్లేశం మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బూరుగు కుమారస్వామి ,కోశాధికారి బొడిగె శ్రీనివాస్,డైరెక్టర్లు బుర్ర కుమార్, కోటగిరి తిరుపతి,పూదరి శ్రీను, బట్టు రాజు, బొడిగె శ్రీనివాస్, బుర్ర మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన వెలుముల అనిల్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. అదేవిధంగామామిడిపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కటమయ్య కీట్లను(సేఫ్టీ మోకులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కుంటేనే నాగరాజు, పన్నాల లక్ష్మారెడ్డి, అప్పాల నాగభూషణం, ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ఉప సర్పంచ్ లు సాయి, కాసర్ల పవిత్ర, డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష కాంగ్రెస్ నాయకులు రెడ్డి, సురేష్, మహేష్ గంగయ్య, రమేష్, సిద్ధి కనక రాములు తదితరులు పాల్గొన్నారు.

# మానాల-మరిమడ్లకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం

### -వేముల ప్రశాంత్ రెడ్డి కృషితో గిరిజనుల చిరకాల స్వప్నం సాకారం
### -బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు దేగావత్ తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త :



మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మానాల, గిరిజన ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చి గిరిజనుల చిరకాస్వప్నాన్ని నిజం చేశారని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు దేగావత్ తిరుపతి అన్నారు. మానాలమరిమడ్లకు బీటీ రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభం కాగామానాల, గిరిజన తండా సర్పంచ్లు, నాయకులతో కలిసి బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు దేగావత్ తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక కృషితోనే ఉమ్మడి మానాలతో పాటు తండాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అభివృద్ధిలో వెనకబడిన మానాగ్రామంతో పాటు గిరిజన తండాల అభివృద్ధికి మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని రోడ్లు, ఆసుపత్రి, పాఠశాలలు తీసుకువచ్చి అభివృద్ధిచేస్తున్నారన్నారు. గత 40 ఏళ్లుగా ఎన్నో ప్రభుత్వాలు మానాలమరిమడ్ల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో గిరిజన ప్రజలు తీవ్రనిరాశకు లోనయ్యారన్నారు. నిర్మాణానికి కృషి చేస్తానని ఎన్నికల్లో గిరిజన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణానికి దాదాపు 8 కోట్ల నిధులు మంజూరుచేయించి నేడు గిరిజనుల చిరకాల స్వప్నాన్ని నిజం చేశారన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆయనకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. వేముప్రశాంత్ రెడ్డికి గిరిజనుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్లు మాలోత్ రాందాస్, బుర్ర శంకర్ గౌడ్, ఇస్లావత్ కిషన్, గుగులోత్ సింధుజ, గుగులోత్ మంజుల, నాయకులు నరేష్ నాయక్ , మాలోత్ నరహరి నాయక్, గుగులోత్ రాజు, గుగులోత్ గంగాధర్, గుగులోత్ రాజు, తూం జలపతి, భూమానాయక్, లక్కాకుల రమేష్, గిరిజన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హన్మక్కపల్లి శివారులో చిరుత సంచారం

### లేగ దూడపై దాడి చేసి చంపిన చిరుత పులి
### బాధిత రైతును పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత పులుల సంచారం హడలెత్తిస్తుంది. గత వారం రోజులుగా వేములవాడ, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి మండలాల్లో చిరు తపులులు సంచరిస్తున్నడంతో రైతులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తాజా గా వేములవాడ రూరల్ మండల పరిధిలో హన్మక్కపల్లి గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకి చెందిన పొలం దగ్గర కట్టేసిన లేగ దూడ పై చిరుత దాడి చేసి చంపినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వేములవాడ పట్టణ శివారులోని హన్మక్కపల్లి వరకు చిరుత సంచారం ఉన్నందున వేములవాడ రూరల్ పరిధిలో గల గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పోలీసులు, ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ప్రజలు పొలాల వద్దకు వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్ళొద్దని, పొలాల వద్ద పశువులను రాత్రి పూట కట్టేయొద్దన్నారు. కాగా చిరుత దాడిలో మృతి చెందిన లేగా దూడను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు చూసి బాధిత రైతు ను పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ఘనంగా బద్ది పోచమ్మకు బోనాలు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ బోనాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శివరాత్రివేడుకలు ముగిసిన సందర్భంగా కుల సంఘాల నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుల చప్పుల్లతో ఊరేగింపుగా కుటుంబ సభ్యులతో బుర్గాజరాజేశ్వర స్వామివారి ఆలయం పక్కనున్న బద్ది పోచమ్మ వద్దకు వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఇలాంటి కార్యక్రమం చేయడం వలప్రజలకు ఎలాంటి కీడులు జరగవనీ, వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటారని అక్కడిగ్రామస్తుల నమ్మకం. ఇట్టి బోనాలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాసభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## విశిష్ట సాహితీ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న ఆర్మీ అధికారి రాజు

చందుర్తి ప్రభాతవార్త:



ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాదకుడు, భరత మాత గర్వించే తెలంగాణ ముద్దుబిడ్డ డా. పెరుక రాజు సాహిత్యంలో చేస్తున్న విశిష్ట కృషికి గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన విశిష్ట సాహితీ ప్రతిభ పురస్కారం అనుకున్నాను, 2026 సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన కలంతో వివిధ భాషల్లో ఆయన చేస్తున్న అవిరళ విశిష్ట సాహిత్య సాగు ప్రతిభ కు గుర్తింపుగా హైదరాబాద్ లో రవీంద్ర భారతి లో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, ఆదిలీల ఫౌండేషన్ న్యూఢిల్లీ తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రధానం చేశారు. రాజు గేయం" తెలుసుకో" అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డా, కేశరాజు రాంప్రసాద్, తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షులు, నిర్వాహకులు పి బడే సాబ్. డా ఆదినారాయణ, ఆదిలీల ఫౌండేషన్, న్యూ ఢిల్లీ అధ్యక్షులు, బాల చారి , తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, కార్య దర్శి, కుమారి పి వృశ్ధ, రాధ కుసుమం సాహితీ వేత్తలు, భాషా ప్రేమికులు, కవులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో (నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్) ప్రకృతి వ్యవసాయం పై శుక్రవారంఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దుర్గారాజు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పైన దృష్టి సారించాలని, రసాయనాలను తగ్గించి సహజంగా ఉపయోగించే జీవామృతం, బీజామృతం, ఆవు పేడ, ఆవు మూత్రం వంటి సహజ ఎరువులను వాడుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ కృషి సఖీలు అనూష, గంగాజల సేంద్రియ ఆదర్శ రైతు సూత్రం కరుణాకర్ రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని ధర్మారం గ్రామంలో బాధిత కుటుంబాలను వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన మల్లబోయిన మహేష్, లింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు చంద్రయ్యగౌడ్, పర్శరాములు, గోపి, నాగుల రాజు, గంగుల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రమాదాల నివారణకే కాటమయ్య కిట్లు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కిట్లు వినియోగించుకోవాలని ఎక్సైజ్ ఎస్సై సంతోష్ సూచించారు. శుక్రవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గౌడ కులస్థులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటి, ఈత చెట్లను ఎక్కె సమయంలో చోటుచేసుకుంటున్నాయని, వాటి నివారించేందుకు ప్రభుత్వం గౌడ కులస్థులకు అందించడం జరుగుతుందన్నారు. వీటిని ప్రతి ఒక్క గీతాకార్మికుడు వినియోగించుకోని ప్రమాదలకు లోను కాకుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్య క్షులు అబ్బసాని శంకర్ గౌడ్, గౌడ కులస్థులు పాల్గొన్నారు



# మూడు నెలలుగా జీతాలు లేక పస్తులు

### అర్జీ-3లో విధులు బహిష్కరించిన నర్సరీ కార్మికులు

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణి అర్జీ-3 డివిజన్ సెంటినరికాలనీలో ఉన్న నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్మికులు శుక్రవారం నిరసనకు దిగారు. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది కార్మికులు తమ విధులను బహిష్కరించి నర్సరీ గేట్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. కార్మికులు మాట్లాడుతూ, మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కుటుంబ పోషణ కష్టంగా మారడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతోనే విధులు బహిష్కరించి నిరసనకు దిగాల్సి వచ్చిందని



చెప్పారు. యూనియన్ నాయకుడు ఉడుత శంకర్ మాట్లాడుతూ, వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యను సంస్థ అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:




మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పాటలు అందరిని ఆకట్టుకున్నాయి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు పలికారు. ప్రిన్సిపాల్ కోట ఉష మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్పులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్, ఉపాధ్యాయులు కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి నీటి శుద్ధి యంత్రం బహూకరణ

దాతలను సన్మానించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి దాతలు అనంతుల రాజేశ్వరి – లక్ష్మయ్య దంపతులు శుక్రవారం ఆర఼్ఓ, నీటి శుద్ధి యంత్రాన్ని భక్తిపూర్వకంగా విరాళంగా అందించారు. ఈ ఆర్ఓ. ప్లాంటును సుందిళ్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం నరేందర్ రెడ్డి రాజేశ్వరి లక్ష్మయ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కొండపర్తి రాజ్ కుమార్, అర్చకులు రుద్రభట్ల జయంత్ శర్మ, చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ జనగామ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం తో ఇద్దరు అందుల జీవితంలో వెలుగులు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం సెంటినరి కాలనీ టి2-693 లో నివసించే విశ్రాంత సింగరేణి ఉద్యోగి బింగి అశోక్ కుమార్ (63 )సంవత్సరాలు గురువారం రాత్రి గుండె పోటు తో మరణించారు. వారి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖం లో ఉండికూడ నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో సదశయా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. లింగమూర్తి సహకారంతో ఎల్ వి .ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా బింగి అశోక్ కుమార్ కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉన్న భార్య బింగి రాజ కుమారి, కుమారులు బింగి శ్రావణ్ కుమార్, సంతోష్ కుమార్, తల్లి బింగి వెంకమ్మ, సోదరుడు బింగి మల్లేష్ ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దాన్నా కు ముందుకు రావడం అభినందనీయమని, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, లింగమూర్తి. అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, గౌరవ సలహాదారులు నూక రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, జిల్లా అధ్యక్షులు లగిశెట్టి చంద్రమోళి, లయన్స్ క్లబ్ సెంటనరి కాలనీ డైరెక్టర్ వెంకటరమణ రెడ్డి, అధ్యక్షులు మారుతీ, సారయ్య, సమ్మయ్య తదితరులు అభినందించారు.

## రూరల్ ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య శుక్రవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై బుద్ధ మల్లేష్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లయ్యకు ఎస్సై మల్లేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు పట్టణంలోని ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్సై ఈ సందర్భంగా చైర్మన్‌ను కోరారు. పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యమవుతూనే, ప్రజల రక్షణ విషయంలో పాలకవర్గం అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## హనుమన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

చందుర్తి ప్రభాత వార్త:


చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచి పోతరాజు భారతి నగేష్ భూమి పూజ చేశారు, అర్చకులు పవన్ శర్మ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరూ సహకరించడం అభినందనీయమన్నారు, సాధ్యమైనంత తొందరగా ఆలయాన్ని నిర్మిస్తామని సర్పంచ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డు భూమయ్య, వైస్ చైర్మన్ కొత్త శ్రీనివాసరెడ్డి నాయకులు గుడిసె రమేష్, బుర్ల మల్లేశం, వెంకటేశం, లచ్చిరెడ్డి, బత్తుల సురేష్, రాజిరెడ్డి, మహేందర్ రెడ్డి, ముత్తయ్య, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బూడిద మంగ ఓదెలు కుమార్తె శ్రీ దివ్య ప్రసాద్ గార్ల వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శుక్రవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే సెంటనరి కాలనీ సిఎన్ సిఒ క్లబ్ లో జరిగిన శ్రావణ్ సౌమ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, బూరుగు రాజు, సైన్ల సత్యనారాయణ, జాపతి శేఖర్, బొంకూరి పోషం, బర్ల శ్రీకాంత్, శివ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి భాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అర్చకుల సమక్షములో వేద మంత్రాలతో పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమములో పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, జంబోజు శ్రీమతి, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ మోహన్ శర్మ తో పాటు, ప్రజా ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాలలలో శ్రీమంతం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని సూరయ్యపల్లి అంగన్వాడి పాఠశాలలో శుక్రవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం సందర్భంగా గర్భిణీ స్త్రీ మమతకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, గ్రామ మహిళలు కూడా పాల్గొని మమతకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ అరెల్లి సుచితవరుణ్ గౌడ్, వార్డు సభ్యులు రావుల బాణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రేపాక శ్రావణి, ఏఎన్ఎం శ్వేత, అంగన్వాడి టీచర్లు వనిత, ఆరెల్లి ఈశ్వరి, ఆశ వర్కర్ ఆర్ల స్వరూప రాణి, ఆయా గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో ప్రకృతి, సైన్‌పై అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





స్థానిక గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం ప్రకృతిని, వైజ్ఞానిక దృకృథాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి ప్రజాకవి జయరాజు, విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్, కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, అమ్మ నేత్ర అవయవదాన ప్రోత్సాహక సంఘం నేత ఈశ్వర లింగం ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రకృతిని, గాలిని, నీటిని కలుషితం చేయకుండా కాపాడుకోవాలని, విద్యార్థులు మూఢనమ్మకాలను వీడి సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు. అలాగే అవయవదానం, నేత్రదానం ద్వారా అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎలఎ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. విజయ్ కుమార్, విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు ఆదం రాజు, నాయకురాలు శోభారాణి, కార్యదర్శి మహమ్మద్ అలీ, ఎసఎఫఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫఐ జిల్లా అధ్యక్షుడు జి. సురేష్, ప్రిన్సిపల్ జే. రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎ.ఐ. యుగంలో ఏకాగ్రతకు ప్రతీకగా శతావధానం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం వేదిక ఎ.ఐ. యుగంలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సాహిత్య పాండిత్యాలకు ప్రతీకగా నిలిచే అవధాన ప్రక్రియకు కాకతీయ విశ్వవిద్యాలయం వేదిక కానుందని పాలక మండలి సభ్యులు, తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డా. చిర్రా రాజు తెలిపారు. విశ్వవిద్యాలయ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం, వరంగల్ కాకతీయ పద్య కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈనెల22, 23, 24 తేదీలలో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో "శతావధానం" మహోత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. ఈనెల22న జరిగే ప్రారంభ సభకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖామాత్యులు కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. విశిష్ట అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి పాల్గొంటారు. అతిథులుగా శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, హన్మకొండ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొనున్నారు. అవధాన విద్యా వికాస్ పరిషత్ అధ్యక్షులు మరుమముల దత్తాత్రేయ శర్మ, చేపురి శ్రీరామ్ విభాగాధిపతి డా. మామిడి లింగయ్య, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ మాట్లాడారు. గిరిజా మనోహర్‌బాబు, గట్టు మహేష్ బాబు, ఆచార్య మామిడాల ఇస్తారి, నరుమంచి అనంత కృష్ణ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో విభాగ అధ్యాపకులు డా. కర్రె సదాశివ, అక్కెర కరుణా సాగర్, జీడికంటి శ్రీనివాస మూర్తి, వెలుగు ప్రభాకర్, గొట్టి ముక్కుల గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన డైరీ-కాలెండర్ ఆవిష్కరణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ గెజిట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన డైరీ కాలెండర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సుజాత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బందికి మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు లింగ రామ్మోహన్, కార్యదర్శి రాజశేఖర్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సాగర్ రావు, సందీప్, హరి నాయక్, జ్యోతి, ఎం.ఓ. సత్యనారాయణతో పాటు ఆరోగ్య విద్యా బోధకులు భువనేశ్వర్, శంకర్, శ్రీనివాస్, శ్రీధర్, రాజేశం మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య శుక్రవారం పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్యను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య ఆర్డీవోకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నూగిళ్ల మల్లయ్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలోనూ, పట్టణ సుందరీకరణలోనూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం, మున్సిపల్ పాలకవర్గం సమన్వయంతో పనిచేసి పెద్దపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆర్డీవో ఆకాంక్షి ంచారు.

## కొమ్మాల జాతరలో సైకిల్ స్టాండ్ వేలంపాట

గీసుగొండ ప్రభాతవార్త

కొమ్మాల గ్రామ ప్రజలకు తెలియజేయునది సైకిల్ స్టాండ్ వేలంపాట కొన్ని అనివార్య కారణాల వల్ల తేదీ.21.02.26 రోజున ఉదయం 10 గంటలకు నిర్వహించుటకు వాయిదా పడినది.ఈరోజు 5 గంటల వరకు డిపాజిట్స్ తీసుకొనబడును .కావున ఇట్టి విషయాన్ని డిపాజిట్ దారులు గ్రామ ప్రజలు గమనించ గలరని కొమ్మాల పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు

## ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో నిర్వహించిన 7రోజుల ప్రత్యేక శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలో నిర్వహించిన సర్వే నివేదికను గ్రామ అధికారులకు సమర్పించారు. ప్రభుత్వ పథకాలు గ్రామప్రజలకు ఎంతవరకు అందుతున్నాయి, వారు పొందుతున్న పథకాలు ఏమిటి, ఇంకా ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి అనే అంశాలపై సమగ్ర నివేదిక అందజేశారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సూచనలు కూడా చేశారు. ముగింపు కార్యక్రమానికి ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.కవిత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపసర్పంచ్ కె.శిరీష మాట్లాడుతూ, శిబిరంకోసం మా గ్రామాన్ని ఎంపిక చేయడం ఆనందకరం. వాలంటీర్లు గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మేలుచేసారు. వారి సేవా తపన ప్రశంసనీయం అని అభినందించారు.

# ధర్మపురి వార్త

## రైతుల ఆదాయ భద్రతకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం పరిధిలోని వెంగలాపూర్ గ్రామంలో రైతుల ఆర్థిక భద్రత, స్థిరమైన ఆదాయం లక్ష్యంగా ఉద్యానవన శాఖ మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంటపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రైతుల జీవనోపాధి మెరుగుదలకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ధర్మపురి ఉద్యానవన అధికారి అర్చన మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన మూడు సంవత్సరాల నుంచే దిగుబడి ప్రారంభమై సుమారు 30 సంవత్సరాల వరకు కొనసాగుతుందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలను 90 శాతం సబ్సిడీపై కేవలం రూ.20కే అందిస్తున్నామని, డ్రిప్ సదుపాయంపై 80 నుంచి 100 శాతం వరకు సబ్సిడీ అందజేస్తున్నామని చెప్పారు.అలాగే ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగులో ఉన్నాయని తెలిపారు. వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల నష్టం తక్కువగా ఉండటంతో పాటు కోతుల బెడద కూడా ఉండదని చెప్పారు. 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కంపెనీ గెలలను కొనుగోలు చేస్తుందని తెలిపారు.రైతుల ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు వ్యవసాయ రంగంలో స్థిరత్వం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి రాంరెడ్డి, సత్తయ్య, శంకరయ్య, ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణ, లోహియా ఎడిబుల్ ఆయిల్ ఫీల్డ్ ఆఫీసర్ సంజీవ్ తదితరులు పాల్గొని రైతులకు సూచనలు చేశారు.

## నిరుపేద విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

ధర్మపురి ,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం గోవిందుల పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు నిరుపేద విద్యార్థులకు జగిత్యాల డి ఎస్ పి రఘు చందర్ శుక్రవారం దేవస్థానం ఈవో శ్రీనివాస్, పోలీస్ అధికారులతో కలిసి సైకిళ్లను పంపిణీ చేశారు. గోవిందుల పల్లి గ్రామానికి చెందిన ఎస్. పవన్ కుమార్, ఎల్ . విష్ణువర్ధన్, జి అవంతిక లు నేరెళ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రతిరోజు నడుచుకుంటూ వెళ్తున్నారు. ఇటీవల ఓ సామాజిక కార్యక్రమానికి డి ఎస్ పి తో పాటు దేవస్థానం ఈవో, స్థానిక పోలీసు అధికారులు హాజరయ్యారు. సదరు పేద విద్యార్థుల పరిస్థితిని వీరు తెలుసుకొని,డీఎస్పీ ఆధ్వర్యంలో ఇరువురు విద్యార్థులకు,దేవస్థానం ఈవో శ్రీనివాస్ పక్షాన ఓ విద్యార్థికి సైకిళ్లను బహుకరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్ శుక్రవారం వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ,ఎస్ఐలు మహేష్, రవీందర్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

